


www.vibharenews.com

# విభారె

తెలుగు దినపత్రిక

VIBHARE TELUGU DAILY






PUBLISHED FROM KURNOOL ఎడిటర్ : ఆవుల విజయ భాస్కర రెడ్డి శుక్రవారం 20-01-2023 సంపుటి : 04 సంచిక : 131 పేజీలు : 4 వెల : రూ 3-00


## మా ప్రాధాన్యం ఓటు బ్యాంకు కాదు.. అభివృద్ధి మాత్రమే : మోదీ



యాద్గిర్ (కర్ణాటక): 21వ శతాబ్దంలో భారత్ అభివృద్ధికి నీటి భద్రత ఎంతో అవసరమని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.కర్ణాటక యాద్గిర్ జిల్లాలో నీటి పారుదల, తాగునీరుకు సంబంధించి వివిధ అభివృద్ధి కార్యాక్రమాలతో పాటు జాతీయ రహదారి అభివృద్ధి కార్యక్రమాలకు ప్రధాని మోదీ శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ.. వచ్చే 25ఏళ్లు ప్రతిపౌరుడికి, దేశానికి అమృత కాలమని అన్నారు. ఈ సమయంలోనే అభివృద్ధి చెందిన భారత్‌ను నిర్మించుకోవాలని పిలుపునిచ్చారు.'పొలాల్లో మంచి పంటలు, పరిశ్రమలను విస్తరించుకున్నప్పుడే భారత్ అభివృద్ధి చెందుతుంది. మన ప్రభుత్వ ప్రాధాన్యం ఓటు బ్యాంకు కాదు. అభివృద్ధే మనకు ప్రాధాన్యం. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం (కేంద్రంలో రాష్ట్రంలో ఒకే పార్టీ అధికారం) ఉంటే రెట్టింపు సంక్షేమం ఉంటుంది. దీనివల్ల కర్ణాటక ఎలా ప్రయోజనం పొందుతుందో మీరు చూడొచ్చు. కర్ణాటకలో గతంలో అధికారంలో ఉన్న పార్టీ (కాంగ్రెస్) అభివృద్ధిని పట్టించుకోలేదు. యాద్గిర్‌తోపాటు ఉత్తర కర్ణాటకలోని కొన్ని ప్రాంతాలను వెనకబడిన ప్రదేశాలుగా ప్రకటించడానికే ఆ పార్టీ తన బాధ్యతను పరిమితం చేసింది' అని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చేటప్పటికి దేశంలో కేవలం 3కోట్ల ఇళ్లకు మాత్రమే కుళాయి ద్వారా నీళ్లు వచ్చేవని.. ప్రస్తుతం 11కోట్ల ఇళ్లకు అందుతున్నాయని చెప్పారు.కర్ణాటక అసెంబ్లీకి ఈ ఏడాది మే లోపే ఎన్నికలు జరగనున్నాయి. మొత్తం అక్కడ 224 స్థానాలుండగా కనీసం 150 చోట్ల విజయం సాధించాలని భాజపా లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో ప్రధాని మోదీ ఈ నెలలోనే రాష్ట్రంలో రెండోసారి పర్యటించారు. జనవరి 12న హుబ్బళ్లిలో నేషనల్ యూత్ ఫెస్టివల్‌ను ప్రారంభించిన మోదీ.. భారీ రోడ్‌షో కూడా నిర్వహించారు. తాజాగా రూ. పదివేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రారంభ, శంకుస్థాపనలు చేశారు.

## విదేశాల్లో కోర్సులను మన విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి: సీఎం జగన్



అమరావతి: ఉన్నత విద్యాశాఖపై ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమీక్ష చేపట్టారు. తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ సమీక్షా సమావేశానికి విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, సీఎస్ డాక్టర్ కే ఎస్ జవహర్ రెడ్డి, విద్యాశాఖ సలహాదారు ఏ సాంబశివారెడ్డి, ఉన్నత విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి జె శ్యామలరావు, ఆర్‌జీయూకేటీ ఛాన్సలర్ ప్రొఫెసర్ కే సి రెడ్డి, కాలేజీ ఎడ్యుకేషన్ కమిషనర్ పోలా భాస్కర్, ఉన్నత విద్యామండలి ఛైర్మన్ ప్రొఫెసర్ కె హేమచంద్రారెడ్డి ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.డిగ్రీ చదువుతున్నవారి నైపుణ్యాలను బాగా పెంచాలి. వివిధ కోర్సులను పాఠ్యప్రణాళికలో ఇంటిగ్రేట్ చేయాలి. విదేశాల్లో విద్యార్థులకు అందిస్తున్న వివిధ కోర్సులను పరిశీలించి వాటిని కూడా ఇక్కడ విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలి. జాబ్ ఓరియెంటెడ్ కరిక్యులమ్ ఉండాలి. సర్టిఫైడ్ ఆన్‌లైన్ వర్టికల్స్ కరిక్యులమ్‌లో భాగం కావాలి. ఈ తరహా కోర్సుల వలన డిగ్రీ పూర్తయ్యేనాటికి స్వయం ఉపాధి అందుతుంది. ప్రఖ్యాత కాలేజీల కరిక్యులమ్ చూసి, వాటిని మన దగ్గర అమలయ్యేలా చూడాలి. స్వయం ఉపాధిని కల్పించే నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ వంటి సంస్థలతో ఈ కోర్సుల కోసం టైఅప్ చేసుకోవాలి. రిస్క్ ఎనాలసిస్, బ్యాంకింగ్, రిస్క్ మేనేజిమెంట్, రియల్ ఎస్టేట్ వంటి కోర్సులపై దృష్టి పెట్టాలి. వచ్చే జూన్ నాటికి పాఠ్యప్రణాళికలో ఈ కోర్సులు భాగం కావాలి.ఉన్నత విద్యాశాఖలో ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చాము. ఈ ఖాళీల భర్తీపై ప్రత్యేకంగా దృష్టిపెట్టాలి. కోర్టు కేసులను వీలైనంత త్వరగా పరిష్కారం చేసుకుని జూన్ నాటికి నియామక ప్రక్రియను ప్రారంభించేలా చూడాలి. ఉన్నత విద్యాశాఖలో పెద్ద ఎత్తున సంస్కరణలు చేపడుతున్నాము. ఈ నేపథ్యంలో సిబ్బంది భర్తీ కూడా త్వరితగతిన చేపట్టాలి. ఆ మేరకు మరింత చురుగ్గా పనిచేయాలి.ఉన్నత విద్యాశాఖ పరిధిలోని ప్రతి కాలేజీలో కూడా బోధనపరంగా, వసతులు పరంగా నాణ్యత పెరగాలి. ప్రతి విద్యా సంస్థ కూడా నాక్ అక్రిడిటేషన్ సాధించాలి. మూడేళ్లలో కాలేజీల ప్రమాణాలు పెంచుకునేలా వారికి చేయూత నివ్వాలి. ఒక్కో ఏడాది ఒక్కో లక్ష్యాన్ని అందుకుంటూ మూడేళ్లలో ప్రమాణాలు పెంచుకోవాలి. మూడేళ్ల తర్వాత కచ్చితంగా ఉన్నత విద్యాశాఖలోని విద్యాసంస్థలు నాక్ అక్రిడిటేషన్ సాధించాలి. అలా సాధించలేని పక్షంలో సంబంధిత కాలేజీల గుర్తింపును రద్దు చేయాలి. అప్పుడే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుంది.కళాశాలల్లో కోర్సులన్నీ నేటి అవసరాలకు తగిన విధంగా రూపొందించాలి. కళాశాలలకు అనుమతుల విషయంలో కూడా యూనిఫామ్ పాలసీ ఉండాలి. వివిధ కోర్సులకు సంబంధించిన కరిక్యులమ్ అందించే బాధ్యత స్కిల్ యూనివర్సిటీ తీసుకోవాలి. నియోజకవర్గానికి ఒకటి చొప్పున 175 స్కిల్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నాము. ఆయా జిల్లాల్లో అందుబాటులో ఉన్న పరిశ్రమలకు అనుగుణంగా కోర్సులు ఏర్పాటు చేయాలి. హై ఎండ్ స్కిల్స్‌లో భాగంగా.. సాఫ్ట్‌వేర్ స్కిల్స్‌ను కూడా అభివృద్ధి చేయాలి.కోడింగ్, క్లౌడ్ సర్వీసెస్ వంటి డిమాండ్ ఉన్న కోర్సులపై దృష్టి పెట్టాలి. విద్యార్థులకు సర్టిఫికేషన్ ఉంటేనే ఎంప్లాయిమెంట్ పెరుగుతుంది. ఐటీ, స్కిల్ డెవలప్‌మెంట్ శాఖలు కలిపి కరిక్యులమ్ రూపొందించాలి. సోలార్ పార్క్‌లు, సోలార్ మోటార్లు, ప్యానెల్స్ రిపేరు వంటి వాటిలో నైపుణ్యం కొరత చాలా ఎక్కువగా ఉంది. ప్రతి నియోజకవర్గంలో ఇవి అందుబాటులో ఉండాలి. ఈ మేరకు కోర్సులు, కరిక్యులమ్, శిక్షణ ఉండాలి. వచ్చే జూన్ లక్ష్యంగా ఈ తరహా కోర్సులు ఏర్పాటు చేయాలి.కొన్ని ప్రైవేటు బీఈడీ కాలేజీల్లో బోధన, వసతులు తీసికట్టుగా ఉన్నాయని, మరికొన్ని కాలేజీలు మోసపూరిత చర్యలకు దిగుతున్నాయని సమావేశంలో చర్చ జరిగింది. ఈ క్రమంలో బోధన సిబ్బంది, వసతి, సౌకర్యాలను ప్రమాణంగా తీసుకోవాలని, అందులో చదివే విద్యార్థుల హాజరును మరొక ప్రమాణంగా తీసుకుని ఆయా కాలేజీలపై ఒక నిర్ణయానికి రావాలన్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ఆదేశించారు.బోధన సిబ్బంది సామర్థ్యాన్ని మెరుగుపరచడానికి తిరుపతి, విశాఖపట్నంలో ఉన్న అకడమిక్ స్టాఫ్ కాలేజీని బలోపేతం చేయడం సహా సెంట్రల్ ఆంధ్రా పరిధిలో ఒక చోట అకడమిక్ స్టాఫ్ కాలేజీ ఏర్పాటు చేయాలని సీఎం జగన్ అధికారులకు సూచించారు

## రామోజీరావుది నల్ల సిరా కాదు.. ఎల్లో సిరా: మంత్రి చెల్లుబోయిన



తాడేపల్లి: ఈనాడు, రామోజీరావు తప్పుడు కథనాలపై మంత్రి చెల్లుబోయిన గోపాలకృష్ణ ఆగ్రహం వ్యక్తం చేశారు. టీడీపీ కరపత్రికగా ఈనాడు కథనాలు రాస్తోంది..కాగా, తాడేపల్లిలో మంత్రి చెల్లుబోయిన మీడియాతో మాట్లాడుతూ.. 'ప్రభుత్వంపై రామోజీరావు విషపు రాతలు రాస్తున్నారు. రామోజీరావుది నల్ల సిరా కాదు.. ఎల్లో సిరా. జర్నలిస్టుల విలువలను దిగజార్చొద్దు. రామోజీరావు ప్రతిపక్షం పాత్ర పోషిస్తున్నారు. వాలంటీర్లపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రజలకు పథకాలు అందిస్తున్నది వాలంటీర్లే. సచివాలయ వ్యవస్థతో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చాము. వాలంటీర్లపై తప్పుడు రాతలు రాయొద్దు. వాలంటీర్లు ఉద్యోగులు కాదు.. సేవకులు. చంద్రబాబు హయంలో పథకాల గురించి వాస్తవాలు రాసారా?. టీడీపీ కరపత్రికగా ఈనాడు కథనాలు రాస్తో?ంది' అంటూ వ్యాఖ్యలు చేశారు.

## ప్రభుత్వ సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారం: హైకోర్టు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సలహాదారుల నియామకంపై హైకోర్టు మరోసారి కీలక వ్యాఖ్యలు చేసింది. దేవాదాయశాఖ సలహాదారు శ్రీకాంత్, ఉద్యోగుల సలహాదారు చంద్రశేఖర్ నియామకాలపైనా దాఖలైన వేర్వేరు పిటిషన్లపై కలిపి ఉన్నత న్యాయస్థానం ఇవాళ విచారణ చేపట్టింది. నిష్ణాతులైన వారినే సలహాదారులుగా నియమిస్తున్నామని ప్రభుత్వం తరఫున అడ్వొకేట్ జనరల్ వాదనలు వినిపించారు. ప్రభుత్వం తుది నిర్ణయానికి ముందు సలహాదారుల అభిప్రాయం తీసుకుంటుందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. మెరిట్స్‌పై వాదనలు వినిపిస్తామని ధర్మాసనానికి తెలిపారు. వాదనలు విన్న ధర్మాసనం.. ఉద్యోగుల టీఏ, డీఏ కోసం మరో సలహాదారుడిని నియమిస్తారా? అని ప్రశ్నించింది. సలహాదారుల నియామకం ప్రమాదకరమైన వ్యవహారమని వ్యాఖ్యానించింది.ఫైనాన్స్ కమిషన్‌ను నియమించాలని కోరుతూ తెదేపా జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డి వేసిన పిటిషన్‌పైనా హైకోర్టులో విచారణ జరిగింది. గతంలో విచారణ సందర్భంగా మూడు నెలల్లో ఫైనాన్స్ కమిషన్ నియమిస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చిందని.. సమయం దాటుతున్నా ఇంకా నియమించలేదని పిటిషనర్ తరఫు న్యాయవాది ఉమేష్ చంద్ర కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వాన్ని ధర్మాసనం ప్రశ్నించగా.. ఫైనాన్స్ కమిషన్ నియామకానికి సంబంధించి ఫైల్ గవర్నర్ పరిశీలనలో ఉందని ప్రభుత్వ న్యాయవాది కోర్టుకు తెలిపారు. గవర్నర్ నుంచి ఆమోదం వచ్చిన వెంటనే ఫైనాన్స్ కమిషన్‌ను నియమిస్తామని చెప్పారు. అందుకు నాలుగు వారాల సమయం ఇస్తున్నామని, ఈలోపు కమిషన్‌ను నియమించాలని ధర్మాసనం ఆదేశించింది. దీనిపై తదుపరి విచారణను ఫిబ్రవరికి వాయిదా వేసింది.

## యోగి వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించిన సీఎం జగన్



తాడేపల్లి: యోగి వేమన జయంతి సందర్భంగా సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. వేమన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో ఇంధన, అటవీ, పర్యావరణ, భూగర్భగనుల శాఖ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.కాగా, యోగి వేమన జయంతిని ప్రతి ఏటా జనవరి 19న అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఇటీవల జీవో కూడా జారీ చేసింది.

## మంగళగిరిలో రాష్ట్ర అటవీశాఖ కార్యాలయం ప్రారంభం

గుంటూరు: గుంటూరు జిల్లా మంగళగిరిలో రాష్ట్ర అటవీ శాఖ కార్యాలయాన్ని మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి గురువారం ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ..



ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రతి కుటుంబానికి ఎంతో కొంత మేలు జరుగుతోందన్నారు.రాష్ట్రంలో ఇంత గొప్ప పరిపాలన ఎప్పుడూ చూడలేదన్నారు. నేను 50 ఏళ్ల నుంచి రాజకీయాల్లో ఉన్నాను. నా రాజకీయ జీవితంలో ఇలాంటి ముఖ్యమంత్రి ఎప్పుడూ రాలేదంటూ పొగడ్తలు కురిపించారు. చంద్రబాబు, పవన్‌లు చేస్తున్న విమర్శలను ప్రజలు పట్టించుకోవడం లేదన్నారు. ఎవరెన్ని మాట్లాడినా ప్రజల అండతో సీఎం జగన్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని స్పష్టం చేశారు.

## గత్యంతరం లేకే గవర్నర్‌ను కలిశాం: ఉద్యోగ సంఘం నేత సూర్యనారాయణ

విజయవాడ: రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులంతా నిస్సహాయ స్థితిలో ఉన్నారని ఆంధ్రప్రదేశ్ ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షుడు సూర్యనారాయణ అన్నారు.సకాలంలో వేతనాలు అందక ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. విజయవాడలోని రాజ్‌భవన్‌లో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్‌ను ఉద్యోగ సంఘాల నేతలు కలిశారు. సూర్యనారాయణ, ఆస్కారరావుతో పాటు మరో ఆరుగురు నేతలు వెళ్లి గవర్నర్‌కు వినతిపత్రం అందజేశారు. ఉద్యోగుల ఆర్థిక ప్రయోజనాలను రాష్ట్ర ప్రభుత్వం సకాలంలో చెల్లించడం లేదని ఫిర్యాదు చేశారు. అనంతరం ఉద్యోగ సంఘాల నేతలు మీడియాతో మాట్లాడారు.ఉద్యోగులకు వేతనాలను ప్రతి నెలా మొదటి తేదీనే ఇవ్వాలని ఉన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని సూర్యనారాయణ ఆరోపించారు. "ఉద్యోగుల అనుమతి లేకుండా జీపీఎస్‌ను విత్‌డ్రా చేశారు. 90వేల మంది ఉద్యోగుల ఖాతాల నుంచి డబ్బులు తీసుకున్నారు. మేం ప్రశ్నిస్తే సాంకేతిక సమస్య వల్ల జరిగిందని అధికారులు చెబుతున్నారు. గవర్నర్‌ను కలిసి అన్ని విషయాలు వివరించాం. మా సమస్యలను గవర్నర్ సానుకూలంగా విని కొన్ని సందేహాలు కూడా వ్యక్తం చేశారు. న్యాయం చేస్తామని ఆయన హామీ ఇచ్చారు.ఉద్యోగ సంఘాల నేతలతో ప్రభుత్వం అవమానకరరీతిలో వ్యవహరిస్తోంది. మేమేమీ గొంతెమ్మ కోర్కెలు కోరడం లేదు. రాష్ట్రవ్యాప్తంగా ఉద్యోగులను సమాయత్తం చేస్తాం. ఏప్రిల్ నుంచి రాష్ట్ర కౌన్సిల్ నిర్ణయం ప్రకారం ఆందోళన చేపడతాం. ఆర్థికశాఖ అధికారులు, మంత్రివర్గ ఉపసంఘానికి సమస్యలు చెప్పాం. వారు స్పందించకపోవడం వల్లే గత్యంతరం లేని పరిస్థితుల్లో గవర్నర్‌ను కలిసి ఫిర్యాదు చేశారు. బకాయిల చెల్లింపులపై జోక్యం చేసుకోవాలని ఆయన్ను కోరాం" అని సూర్యనారాయణ తెలిపారు.



## ఈనెల 28న తిరుమలలో రథసప్తమి వేడుకలు

తిరుమల: తిరుమలలో ఈనెల 28న రథసప్తమి వేడుకలు నిర్వహించనున్నట్టు తితిదే ఓ ప్రకటనలో తెలిపింది. సూర్య జయంతి సందర్భంగా శ్రీవారి ఆలయంలో రథసప్తమి పర్వదినం జరగనుంది.ఈ సందర్భంగా ఏడు వాహనాలపై స్వామివారు ఆలయ మాడ వీధుల్లో విహరించి భక్తులకు దర్శనమిస్తారు. రథ సప్తమి పర్వదినం నేపథ్యంలో ఆలయంలో నిర్వహించే కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం, సహస్ర దీపాలంకార సేవలను తితిదే రద్దు చేసింది.

వాహన సేవల వివరాలు..

ఉదయం 5.30 నుంచి 8 గంటల వరకు (సూర్యోదయం ఉదయం 6.45 గంటలకు) సూర్యప్రభ వాహనం.

ఉదయం 9 నుంచి 10 గంటల వరకు చిన్నశేష వాహనం.

ఉదయం 11 నుంచి 12 గంటల వరకు గరుడ వాహనం.

మధ్యాహ్నం 1 నుంచి 2 గంటల వరకు హనుమంత వాహనం.

మధ్యాహ్నం 2 నుంచి 3 గంటల వరకు చక్రస్నానం.

సాయంత్రం 4 నుంచి 5 గంటల వరకు కల్పవృక్ష వాహనం.

సాయంత్రం 6 నుంచి 7 గంటల వరకు సర్వభూపాల వాహనం.

సాయంత్రం 8 నుంచి 9 గంటల వరకు చంద్రప్రభ వాహనం

# సంపాదకీయం

శుక్రవారం 20-01-2023

## చైనాను మించిపోతున్న భారత్

ప్రపంచంలో అత్యధిక జనాభా ఎక్కువగా ఉన్న దేశం ఏదంటే...చైనా అని అందరం ఠక్కున సమాధానం చెప్పేస్తాం. ఆ తరవాత భారత్‌లోనూ అదే స్థాయిలో జనాభా ఉంది. పాపులేషన్‌కి అంత పాపులారిటీ సంపాదించిన చైనా...ఇప్పుడు ఆ విషయంలో వెనకబడుతోంది. గత ఆరు దశాబ్దాల్లో ఎప్పుడూ లేని విధంగా గతేడాది జనాభా తగ్గిపోయింది. సుమారు 142 కోట్లుగా ఉన్న జనాభాలో 8 లక్షల 50 వేల మేర తగ్గింది. 1961 తరవాత ఈ స్థాయిలో జనాభా తగ్గడం ఇదే తొలిసారి. ఈ కారణంగా...భారత్ ఖాతాలో ఓ రికార్డు చేరనుంది. ఇప్పటి వరకూ జనాభా విషయంలో చైనా ముందంజలో ఉండగా...ఇప్పుడా స్థానాన్ని భారత్ భర్తీ చేసేందుకు అవకాశాలున్నాయి. ఐక్యరాజ్య సమితి నిపుణులు 2022లోనే ఇండియా జనాభాను అంచనా వేశారు. 141కోట్ల జనాభా ఉన్నట్టు తెలిపారు. అయితే..చైనాను దాటేసి మరీ భారత్ ముందు వరసలో నిలబడుతుందని వాళ్లు ఊహించలేదు. ఇప్పుడు చైనా జనాభా తగ్గడం వల్ల త్వరలోనే భారత్ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ జనాభా ఉన్న దేశంగా రికార్డు సృష్టించే అవకాశముంది. సాధారణంగా భారత్‌లో ప్రతి పదేళ్లకోసారి జనాభా లెక్కలు వెల్లడిస్తారు. చివరిసారి 2011లో ఈ గణన జరిగింది. మళ్లీ 2021లో జరగాల్సి ఉన్నా...కరోనా కారణంగా వాయిదా పడింది. ఇక చైనా విషయానికొస్తే...జనాభాలో ఈ తగ్గుదల 2050 వరకూ కొనసాగుతుందని నిపుణులు అంచనా వేస్తున్నారు. 2050 నాటికి కనీసం 11 కోట్ల మేర జనాభా తగ్గుతుందని చెబుతున్నారు. “చైనా ఆర్థిక, సామాజిక స్థితిగతుల్లో అంతరాలు ఏర్పడుతున్నాయి. అందుకు తగ్గట్టుగా విధానాల్లో మార్పు చేసుకోక తప్పదు” అని స్పష్టం చేస్తున్నారు. శ్రామిక శక్తి తగ్గిపోతుండటం వల్ల మొత్తంగా దేశ తలసరి ఆదాయంపై ప్రతికూల ప్రభావం పడుతుందని హెచ్చరిస్తున్నారు. జనాభా పెరిగిపోతుందన్న ఉద్దేశంతో మూడు దశాబ్దాల పాటు ఒక జంటకు ఒకే బిడ్డ అనే నిబంధనను చైనా అమలు చేసింది. కానీ జనాభాలో వృద్ధుల శాతం పెరిగిపోవడం... పని చేసేవారి సంఖ్య తగ్గిపోతూండటంతో ఆందోళనతో..ఏడేళ్ల క్రితం ఒకే సంతానం విధానాన్ని మార్చింది. ఇద్దరు పిల్లల్ని కనేందుకు అనుమతిచ్చింది. కానీ ప్రజలు మాత్రం ఒక్కరు చాలని సరి పెట్టుకుంటున్నారు. దాంతో జనాభా వృద్ధి రేటులో ఆశించిన ఫలితాలు రావడం లేదు. చివరికి ముగ్గురు పిల్లల విధానాన్ని ప్రకటించారు. చైనా జనాభా వృద్ధి రేటుఅరశాతం కూడా లేదు. ఇద్దరు పిల్లలను కనొచ్చంటూ ప్రకటన చేసినా.. ఆశించిన స్థాయిలో వృద్ధి రేటు లేకపోవడంతో.. ముగ్గురు సంతానం నిర్ణయాన్ని తీసుకుంది. 2019 జనాభా లెక్కల సగటును పరిశీలిస్తే ప్రతి వెయ్యి మందికి 10.48 మంది మాత్రమే పిల్లలు జన్మనిస్తున్నట్లు నిర్ధారణ అయింది. ఐదేళ్లుగా జననాల రేటు తగ్గుతూపోతుండడంతో తీవ్రంగా ఆందోలన చెందుతున్న చైనా ముగ్గురు పిల్లలకు అనుమతించింది. కానీ చైనా ప్రజలు ముగ్గురు పిల్లల్ని కనేందుకు ఆసక్తి చూపించడం లేదు.

## కృష్ణా బోర్డు కోసం ధర్మదీక్షలు

కర్నూలు, జనవరి 19,ఆంధ్రప్రదేశ్ అధికార పార్టీ వైఎస్ఆర్‌సీపీకి ఇప్పుడు రాయలసీమ సెంటిమెంట్ రివర్స్ అవుతున్నట్లుగా కనిపిస్తోంది. న్యాయరాజధాని అంశంపై సుప్రీంకోర్టులో చేసిన వాదనలు, జ్యూడిషియల్ అకాడమిని అమరావతికి తరలించడంతో పాటు తాజాగా కేఆర్ఎంబీ విషయంలోనూ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం వివాదాస్పదమవుతోంది. ధర్మదీక్ష పేరుతో రాయలసీమకు న్యాయం చేయాలని కొన్ని సంఘాలు ఉద్యమబాట పట్టడం చర్చనీయాంశమవుతోంది. రాష్ట్ర విభజన చట్టం 2014 ప్రకారం ఏర్పాటైన కృష్ణా రివర్ మేనేజ్ మెంట్ బోర్డు కార్యాలయం ప్రస్తుతం హైదరాబాద్‌లో ఉంది. గోదావరి రివర్ మేనేజ్ మెంట్ బోర్డును తెలంగాణకు.. కృష్ణాబోర్డును ఏపీకి కేటాయించారు. ఈ బోర్డు కార్యాలయాన్ని విశాఖకు తరలించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయించింది. కృష్ణానదిపై కీలకమైన ప్రాజెక్టు ఉన్న ఉమ్మడి కర్నూలు జిల్లా ప్రాం తంలో కాకుండా కృష్ణాజలాలకు సంబంధం లేని విశాఖపట్టణంలో కెఆర్ ఎంబి కార్యాలయం ఏర్పాటు చేయడమేమిటన్న వాదన రాయలసీమ వాసులలో వినిపిస్తోంది. అందుకే కెఆర్ ఎంబి కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో చేస్తున్న ఆందోళనల పరంపరంలో భాగంగా రాయలసీమ సాగునీటి సాధన సమితి ఆధ్వర్యంలో ఈ నెల 18న నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద భారీ ఎత్తున ధర్మదీక్ష నిర్వహించనున్నారు. కృష్ణా జలాల పంపకంలో ఎలాంటి వివాదాలు రాకుండా రాష్ట్ర విభ జన చట్టం 2014 కృష్ణా రివర్ మేనేజిమెంట్ బోర్డు కెఆర్ఎంబి అనే సాధికార వ్యవస్థ రూపకల్పనకు నిర్దేశించింది. కారణా లేవైనా రాష్ట్ర ప్రభుత్వం బోర్డును విశాఖపట్టణం లో ఏర్పాటు చేయాలని గత ఏడాది సిఫార్సు చేయడంతో వి వాదం మొదలైంది. మొత్తం కృష్ణాజలాల వినియోగానికి సం బంధించిన అత్యంత కీలకమైన శ్రీశైలం ప్రాజెక్టు రాయలసీమ ప్రాంతానికి చెందిన ఉమ్మడి కర్నూలు జిల్లాలో ఉండగా, బో ర్డు ప్రధాన కార్యాలయాన్ని కృష్ణా జలాలతో సంబంధం లేని విశాఖపట్టణంలో ఏర్పాటు చేయడమేమిటని రాయలసీమ ఉద్యమవాదులు ప్రశ్నిస్తున్నారు. ఒకవిధంగా కృష్ణా జలాలకు సంబంధించిన వివాదమనే ఫుట్‌బాల్ ఆట రాయలసీ మలో జరుగుతుండగా, దగ్గరుండి పర్యవేక్షించాల్సిన రెఫరీ వంటి బోర్డు ఎక్కడో వైజాగ్‌లో ఉండడమేమిటని రాయల సీమవాదులు ప్రశ్నిస్తున్నారు. పలురకాల ఆందోళనలు, నిరసన ప్రదర్శనలు చేసిన రాయలసీమ సాగునీటి సాధన సమితి, అటు ముఖ్యమంత్రి కార్యాలయానికి, ఇటు బోర్డు ఛైర్మన్‌కు లేఖలు కూడా రాసిం ది.వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల, కృష్ణా జిల్లాకు చెందిన రైతు సంఘాల నాయకులు కూడా కర్నూలులో బోర్డును పెట్టాలంటున్నారు. శ్రీభాగ్ ఒడం బడికను అమలు చేయాలనే డిమాండ్‌తో 2022 డిసెంబర్ 5న కర్నూలులో నిర్వహించిన సీమ గర్జన సభలో పాల్గొన్న రా యలసీమ ప్రజాప్రతినిధులు పలువురు కర్నూలులో కృష్ణా బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌ను సమర్ధించారు. తమ వంతు ప్రయత్నంగా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్తామని ప్రకటించారు. అయితే ఎలాంటి ముందడుగు పడలేదు. దీంతో నంద్యాల జిల్లా కలెక్టరేట్ వద్ద రాయలసీమ ధర్మదీక్ష పేరుతో భారీ ఎత్తున ప్రదర్శన ఏర్పాటు చేయాలని రాయలసీమ సాగునీటి సాధన సమితి నిర్ణయించింది. కర్నూలులోని కృష్ణా బోర్డు ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో నిర్వహించే ఈ కార్యక్రమం లో అన్ని రాజకీయ పార్టీల, రైతుసంఘాల, ప్రజాసంఘాల ప్ర తినిధులు, రాయలసీమ నలుమూలల నుంచి రాయలసీమ వాదులు పాల్గొంటారని చెబుతున్నారు.కర్నూలు ప్రభుత్వం న్యాయరాజధాని ఇస్తున్నట్లుగా ప్రకటించింది. కానీ ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. న్యాయరాజధాని ఆలోచన విరమించుకున్నామని సుప్రీంకోర్టుకు ప్రభుత్వం తెలియచేయడం సంచలనం సృష్టించింది. తర్వాత జ్యూడిషియల్ అకాడమిని కర్నూలులో ఏర్పాటు చేస్తున్నట్లుగా ప్రకటించి.. జీవో ఇచ్చి చివరి క్షణంలో మార్చారు. ఇప్పుడు కేఆర్ఎంబీని కూడా విశాఖక తరలిస్తున్నారు. ఇవన్నీ వివాదాస్పదమవుతున్నాయి.

## కోనకు కష్టకాలమేనా

గుంటూరు, జనవరి 19, ఉమ్మడి గుంటూరు జిల్లాలో తీర ప్రాంత నియోజకవర్గం బాపట్ల. ఇక్కడ నుంచి 2014, 2019లో వరుసగా ఎమ్మెల్యేగా గెలిచారు కోన రఘుపతి. ముచ్చటగా మరోసారి పోటీ చేసి బాపట్లలో హ్యాట్రిక్ ఎమ్మెల్యేగా పేరు తెచ్చుకోవాలని కోన చూస్తుంటే.. గ్రౌండ్‌లో పరిస్థితులు మరోలా ఉన్నాయట. ఈ దఫా ఆయనకు టికెట్ ఇస్తారా? అనేది కేడర్‌లో పెద్ద డౌట్. దీనికి కారణం నియోజకవర్గంలో ఎమ్మెల్యేపై పెరుగుతున్న అసమ్మతి, రెడ్డి సామాజికవర్గం నుంచి ఆయనంటే వ్యతిరేకతే కారణమని బాపట్లలో చెవులు కొరుక్కుంటున్నారు. ఈ పరిస్థితికి కోన రఘుపతి వైఖరి కూడా కారణమన్నది కొందరు పార్టీ నేతల అభిప్రాయం. ఇదే సమయంలో వచ్చే ఎన్నికల్లో బాపట్లలో కాకుండా.. మరో చోట సీటు ఇవ్వొచ్చనే ఊహాగానాలు షికారు చేస్తున్నాయి. ఈ అంశంపైనే ప్రస్తుతం బాపట్లలో చర్చ జరుగుతోంది.2019లో వైసీపీ అధికారంలోకి రావడంతో కోన రఘుపతిని డిప్యూటీ స్పీకర్‌ను చేశారు సీఎం జగన్. మూడేళ్లపాటు ఆ పదవిలో ఆయన ఉన్నారు. ఆ సమయంలో నియోజకవర్గంలో కేడర్‌ను పట్టించుకోకుండా డిప్యూటీ స్పీకర్ చట్రంలోనే కోన ఉండిపోయారనే విమర్శలు ఉన్నాయి. తన అనుచరులు అవినీతికి పాల్పడినా కోన చూస్తూ ఊరుకున్నారే తప్ప ఏనాడు చర్యలు తీసుకోలేదన్నది మరో ఆరోపణ. కేవలం నలుగురైదుగురు అనుచరులను వెంట పెట్టుకుని.. మిగతావారిని దూరం చేసుకున్నారని చెబుతారు. రియల్ ఎస్టేట్, పెట్రోల్ బంక్, ఇతర వ్యాపారాలపై ఆరోపణలు వెల్లువెత్తినా కోన లైట్ తీసుకున్నారట. బాపట్లలో బలమైన రెడ్డి సామాజికవర్గంతోపాటు, ఎస్సీ సామాజికవర్గాన్నీ దూరం చేసుకోవడంతో సొంత పార్టీలో లుకలుకలు మొదలయ్యాయి.బాపట్లకు చెందిన గాదె వెంకటరెడ్డి, చీరాల గోవర్ధన్‌రెడ్డి, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లును కోన కలుపుకొని వెళ్లలేదనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. కర్లపాలెం ఎంపీపీ పదవిని రెడ్డి సామాజికవర్గానికి ఇస్తానని ఆశపెట్టి కోన మాట తప్పారని ఆ వర్గం గుర్రుగా ఉంది. ఎంపీపీ పదవిని ఎస్సీ మహిళకు ఇచ్చినా.. తర్వాత ఆమెను రాజీనామా చేయాలని ఒత్తిడి చేయడంతో ఆ వర్గం భగ్గుమంది. ఈ విధంగా రెండు సామాజికవర్గాలు ఎమ్మెల్యే అంటే రుసరుసలాడుతున్న పరిస్థితి ఉంది. నియోజకవర్గంలో రెడ్డి సామాజికవర్గం ఓట్లు దాదాపు 27 వేలు.. ఎస్సీ సామాజికవర్గం ఓట్లు 32 వేలు ఉన్నాయి. మీ సామాజికవర్గం ఓట్లు ఎన్నో ఒకసారి చూసుకోవాలని ఎమ్మెల్యే కోనను ప్రశ్నిస్తున్నారట. దీనికితోడు పార్టీ నిర్వహించిన సర్వేల్లో కోన రఘుపతి వెనుకపడ్డారనే ప్రచారం జరుగుతోంది.రోజు రోజుకీ ప్రతికూలత ఎక్కువ అవుతుండటంతో కోనను బాపట్ల నుంచి తప్పించి గుంటూరు పశ్చిమ లేదా ఉమ్మడి గుంటూరు జిల్లాలోని మరో నియోజకవర్గానికి పంపిస్తారనే టాక్ అధికారపార్టీ వర్గాల్లో ఉంది. వచ్చే ఎన్నికల్లో బాపట్ల సీటును రెడ్డి, లేదా ఎస్సీ సామాజికవర్గానికి ఇచ్చే ఆలోచనలో వైసీపీ అధిష్ఠానం ఉందని చర్చ నడుస్తోంది. ఇప్పుడున్న పరిస్థితుల్లో బాపట్లలోని పార్టీ సీనియర్ల సూచన మేరకు అభ్యర్థిని ఎంపిక చేస్తారని కూడా అనుకుంటున్నారట. ఈ ప్రచారంతో బాపట్ల సీటు కోసం వైసీపీలో ఆశావహులు పెరుగుతున్నారు. మరి.. పార్టీ హైకమాండ్ ఏ నిర్ణయం తీసుకుంటుందో.. ఎమ్మెల్యే కోన రఘుపతి ఈ ప్రతికూలతల నుంచి బయట పడతారో లేదో చూడాలి.

## ఆర్టీసీకి సంక్రాంతి కాసులు



విజయవాడ, జనవరి 19, : సంక్రాంతి సీజన్ ను ఏ.పి.ఎస్.ఆర్.టి.సి క్యాష్ చేసుకుంది. అదనపు ఛార్జీలు లేకుండానే ఈ ఏడాది ఆర్టీసీ ఆదాయం పెరిగింది. 50శాతం ఛార్జీల భారం ప్రయాణీకులపై పడకుండా చేయటంతో ఆదరణ పెరిగిందని ఏ.పి.ఎస్ ఆర్.టి.సి ఛైర్మన్ ద్వారకా తిరుమలరావు చెప్పారు.సంక్రాంతికి ముందు రోజుల్లో జనవరి 6 నుండి 14వ తేదీ వరకు ఏపీఎస్ ఆర్టీసీ రికార్డు స్థాయిలో 3,392 ప్రత్యేక బస్సులు నడిపింది. సంక్రాంతికి ముందు రోజుల్లో 3120 ప్రత్యేక బస్సులను నడపాలని యోచిస్తున్నట్లు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి 16 వతేదీన ప్రకటన జారీ చేసింది. సాధారణ ఛార్జీలకే తగిన సంఖ్యలో ఆర్టీసీ బస్సులు అందుబాటులో ఉండటంతో ఏపీ, తెలంగాణ, తదితర ప్రాంతాల ప్రజలు ప్రైవేట్ బస్సుల కంటే, ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులకే ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. తిరుగు ప్రయాణ టిక్కెట్ ఛార్జీపై 10శాతం రాయితీ సౌకర్యం కూడా ప్రయాణికులన ఆర్టీసీ వైపు ఆకర్షించేలా చేసిందని ఎండీ ద్వారకా తిరుమలరావు వెల్లడించారు.సంవత్సరం ఏపీఎస్‌ఆర్టీసీ సంక్రాంతి ముందు రోజుల్లో 2,400 ప్రత్యేక బస్సులను నడిపిందని చెప్పారు. సంక్రాంతి ప్రత్యేక బస్సులకు సాధారణ ఛార్జీలు వసూలు చేయడం వల్ల ప్రయాణికులు ఇతర వాహనాలను ఆశ్రయించకుండా ఏ.పి.ఎస్.ఆర్.టి.సి. బస్సులకే ఎక్కువ మొగ్గు చూపారని అధికారులు చెబుతున్నారు. దీని ఫలితంగా ఆర్టీసీ స్థూల ఆదాయం బాగా పెరిగిందని అన్నారు. గత సంవత్సరం సాధించిన ఆదాయం రూ . 7.17 కోట్లుతో పోలిస్తే, ఈ సంవత్సరం 50% అదనపు ఛార్జీలు లేకుండానే రూ. 7.90 కోట్ల ఆదాయాన్ని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి ఆర్జించిందని తిరుమలరావు తెలిపారు. కాగా, గత ఏడాది ఇవే రోజుల్లో సాధించిన రూ.107 కోట్ల ఆదాయం కంటే ఈ సంవత్సరం రూ. 141 కోట్ల ఆదాయం ఏపీఎస్ ఆర్టీసీ సాధించగలిగిందని ఏ.పి.ఎస్.ఆర్.టి.సి మేనేజింగ్ డైరెక్టర్ ద్వారకా తిరుమల రావు వెల్లడించారు.ఏ.పి.ఎస్.ఆర్.టి.సి గత ఏడాది హైదరాబాద్ నుంచి ఆంధ్రప్రదేశ్ లోని వివిధ ప్రాంతాలకు 824 బస్సులు నడపగా, ఈ సంవత్సరం 1,483 ప్రత్యేక బస్సులను నడిపిందని చెప్పారు. హైదరాబాద్ లో సరైన మౌలిక సదుపాయాలు లేనప్పటికీ పెద్ద ఎత్తున బస్సులు నడిపి, ప్రయాణికుల నుండి ఎటువంటి ఫిర్యాదులు లేకుండా ప్రత్యేక సర్వీసులను నిర్వహించిన ఘటన ఏ.పి.ఎస్.ఆర్.టి.సి కి దక్కిందని తెలిపారు. ముఖ్యంగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఇతర రాష్ట్రాలకు వెళ్లే తిరుగు ప్రయాణికుల కోసం రద్దీని బట్టి ముందస్తు సీట్ల రిజర్వేషన్ కల్పిస్తూ, బస్సులు నిరంతరం అందుబాటులో ఉంచటం వలన ప్రయాణీకులు ఏ.పి.ఎస్.ఆర్.టి.సి కి ఆకర్షితులు అయ్యారని అన్నారు.సంక్రాంతి ముందు రోజుల్లో ఏపీఎస్ ఆర్టీసీ సేవలను విశేషంగా ఆదరించినందుకు ప్రయాణికులందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఆంధ్ర ప్రదేశ్ అంతటా అన్ని ప్రదేశాల నుండి తగిన సంఖ్యలో తిరుగు ప్రయాణం కోసం ఏపీఎస్‌ఆర్టీసీ బస్సులను సిద్ధం చేసినందున ఏపీఎస్ ఆర్టీసీ బస్సులను ఆదరించి సంస్థ అందించే సేవలను పొందడం భవిష్యత్ లో కూడ కొనసాగించాలని ప్రయాణికులకు విజ్ఞప్తి చేస్తున్నామని ద్వారకా తిరుమలరావు పేర్కొన్నారు.

## ఇన్వెస్టర్స్ సమ్మిట్ టెన్షన్

విజయవాడ, జనవరి 19,మీ రాజధాని ఏది ? అనే పేరుతో చాలా రోజులుగా ఏపీ ప్రభుత్వంపై సోషల్ మీడియాలో ట్రోల్స్ నడుస్తున్నాయి. ప్రస్తుతానికి అధికారిక రాజధాని అమరావతి. ఈ విషయాన్ని ప్రభుత్వం కాన్ఫిడెంట్ గా ప్రకటించదు. కానీ అధికార పార్టీ నేతలు,.. స్వయంగా మంత్రులు కూడా ఎప్పుడైనా విశాఖకు పాలనా రాజధాని అని ప్రకటనలు చేస్తూంటారు. కానీ ఎన్నో చట్టపరమైన ఇబ్బందులున్నాయి. కానీ ఇప్పుడు ప్రభుత్వానికి కూడా తమ రాజధాని ఏదో స్పష్టంగా చెప్పాల్సిన సమయం వచ్చింది. అదే పెట్టుబడిదారుల సదస్సు. మార్చిలో ఏపీ ప్రభుత్వం విశాఖలో ఇన్వెస్టర్స్ మీట్ జరపడానికి సన్నాహాలు చేస్తోంది. పెట్టుబడిదారుల సదస్సుకు జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం చాలా మందిని ఆహ్వానిస్తోంది. టెస్లా చీఫ్ ఎలన్ మస్క్.. ఆపిల్ సీఈవో టిమ్ కుక్‌లను కూడా అహ్వానించినట్లుగా మంత్రి అమర్నాథ్ తెలిపారు. ఎంత మంది వస్తారో తెలియదు కానీ.. వచ్చిన వారంతా మీ రాజధాని ఏది అని అడగడం సహజం. ఎందుకంటే ఏ రాష్ట్రానికి..లేదా దేశానికి అయినా రాజధాని కీలకం. రాజధానిగా అమరావతిని అధికారికంగా వారికి చెప్పలేరు. అలాగని.. తమ విధానం మూడు రాజధానులు అని చెప్పలేరు. అందుకే ప్రభుత్వం ఈ విషయంలో ఎలాంటి వ్యూహం అవలంభించాలన్నదానిపై క్లారిటీకి రాలేకపోతోంది. ప్రపంచ ఇన్వెస్టర్లకు రాజధాని విషయంలో ఎలాంటి క్లారిటీ ఇవ్వాలన్న ఆలోచన చేస్తోంది. విశాఖ ఏపీలో ఉన్న భారీ పట్టణం. ఏపీలోనే కాదు.. విశాఖకు దేశంలోనే ప్రత్యేక స్థానం ఉంది. అందుకే.. విశాఖనే రాజధానిగా పెట్టుబడిదారులకు క్లారిటీ ఇవ్వాలని ప్రభుత్వం ఆలోచన చేస్తున్నట్లుగా చెబుతున్నారు. అయితే విశాఖ ఒకటే రాజధాని అని ప్రకటించాలంటే అనేక చట్టబద్ధమైన సమస్యలు ఉన్నాయి. వాటిని ఎలా అధిగమిస్తారన్నది ఇప్పుడు కీలకం. జనవరి 31వ తేదీన సుప్రీంకోర్టులో అమరావతి కేసులపై విచారణ ఉంది. 261మంది ప్రతివాదులకు నోటీసులు జారీ చేశారు. వారి వాదనలు విన్న తర్వాతనే సుప్రీంకోర్టు స్టే ఇవ్వాలా వద్దా అన్నది నిర్ణయం తీసుకుంటుంది. అప్పటి వరకూ రాజధానిని కదిలించలేరు. అధికారికంగా ప్రకటన చేయలేరు. కానీ జనవరి 31న స్టే వస్తుందని.. వైసీపీ వర్గాలు గట్టి నమ్మకంతో ఉన్నాయి. అందుకే విశాఖ రాజధానిగా ప్రకటన ఉంటుందని అంతర్గతంగా ప్రచారం చేస్తున్నారు.

## ఉద్యమంలా దొంగతనం

అనంతపురం, జనవరి 19, తడు అందమైన జీవితాన్ని ఊహించుకున్నాడు. లక్షల్లో సంపాదిస్తూ.. కార్లలో తిరగాలనుకున్నాడు. కానీ అందుకోసం కష్టపడి సంపాదించడానికి బదులుగా అక్రమ మార్గాలను ఎంచుకున్నాడు. దొంగగా మారి బైకులే లక్ష్యంగా చోరీలకు పాల్పడ్డాడు. కానీ చివరకు పోలీసులకు చిక్కి జైలు పాలయ్యాడు.అనంతపురం జిల్లా గుంతకల్లు నగరానికి చెందిన నరేంద్ర రెడ్డి అనే వ్యక్తి విలాస వంతమైన జీవితం కోసం.. త్వరగా డబ్బు సంపాదించే మార్గాన్ని ఎంచుకున్నాడు. బైకు దొంగతనాలకు పాల్పడుతూ జల్సాలు చేశాడు. కానీ ఎన్నాళ్లు తప్పించుకుంటాడు. ఈ క్రమంలోనే గుంతకల్లు పోలీసులు నరేంద్ర రెడ్డిని అరెస్ట్ చేశారు. అతడి వద్ద నుంచి 6 లక్షల రూపాయల విలువ చేసే 13 బైకులను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగానే గుంతకల్ల సీఐ రామసుబ్బయ్య మీడియా సమావేశం ఏర్పాటు చేసి మరీ వివరాలను వెల్లడించారు. కొంత కాలంగా నగరంలో బైక్ లు చోరీ కావడంతో పోలీసులు నిఘా పెట్టినట్లు సీఐ తెలిపారు. జిల్లాలోని పలు రద్దీ ప్రాంతాల్లో బైకులను దొంగిలించి విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు సిబ్బందితో కలిసి ఈ దాడులు నిర్వహించామన్నారు. అందులో భాగంగా గుంతకల్ పట్టమం హనుమేష్ నగర్ కు చెందిన నరేంద్ర రెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు సీఐ వెల్లడించారు. అతని నుంచి సుమారు 6 లక్షల రూపాయల విలువ చేసే 13 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ముద్దాయిని కోర్టుకు హాజరు పరిచి రిమాండ్ కు తరలించామన్నారు. విలాసవంతమైన జీవితం కోసం ఓ వ్యక్తి దొంగతనాలకు పాల్పడుతున్నాడు. గతంలో మోటార్ సైకిళ్లే లక్ష్యంగా చోరీలు చేసే అతడు చాలా సార్లు జైలుకు కూడా వెళ్లొచ్చాడు. అయినప్పటికీ అతని ప్రవర్తన మార్చుకోకుండా దొంగతనాలకు పాల్పడుతూనే ఉన్నాడు. తాజాగా తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకొని చోరీలు చేశాడు. ఓ ఇంటి తాలం పగులగొట్టి 5 వేల రూపాయల నగదు, ఓ మొబైల్ ఫోన్ దొంగిలించాడు. బాధితుల ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు కష్టపడి నిందితుడిని పట్టుకున్నారు. అతడి వద్ద నుంచి సొత్తును స్వాధీనం చేసుకున్నారు. చిన్నతనం నుండే బడి మానేసి ఆవారాగా తిరుగుతూ బెల్లంపల్లిలో మోటార్ సైకిళ్లను దొంగలించగా బెల్లంపల్లి పోలీసులు పట్టుకొని జువైనల్ హోంకు తరలించారు. ఆ తర్వాత జువైనల్ హోం నుంచి బయటకు వచ్చినా అతడి ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాలేదు. మళ్లీ దొంగతనాలు చేస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. ఇలా నిజామాబాద్, ఆదిలాబాద్, వరంగల్ లోని జైల్లో శిక్ష అనుభవించాడు. వరంగల్ జైలులో ఉండగా రామకృష్ణపూర్ పోలీసులు ఇతనిపై పీడి యాక్ట్ కూడా నమోదు చేశారు. అన్ని కేసుల్లో జైలు శిక్ష అనుభవించి నవంబర్ 18వ తేదీ 2022రోజు జైలు నుంచి బయటకు వచ్చాడు. ఈ క్రమంలోనే ఆసిఫాబాద్ వెళ్లిన సదరు నేరస్థుడు నవంబర్ 21వ తేదీ 2022 రోజున అర్ధరాత్రి ఓ ఇంటి ముందు పార్కు చేసి ఉన్న హీరో గ్లామర్ మోటార్ సైకిల్ ను దొంగలించినట్లు పోలీసులు తెలిపారు. దొంగలించిన మోటార్ సైకిల్ పై డిసెంబర్ నెల మొదటి వారంలో వరంగల్ కు వచ్చి శివనగర్ ఏరియాలో తిరుగుతూ.. అర్ధరాత్రి ఒక తాళం వేసి ఉన్న ఇంటిని గుర్తించి అక్కడ కూడా చోరీకి పాల్పడినట్లు తెలిపారు. అయిదే ఇంటి తాళం పగులగొట్టిన నిందితుడు.. లోనికి ప్రవేశించి బీరువా తెరచి అందులోని ఉన్న డబ్బులతో పాటు వివో సెల్ ఫోన్ ను దొంగలించుకొని పారిపోయినట్లు వివరించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టారు. నిందితుడి పట్టుకొని అరెస్ట్ చేశారు.

## క్యాట్ పైనే ఐఏఎస్ అధికారులు

విజయవాడ, జనవరి 19,రాష్ట్ర విభజన సమయంలో ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు కేంద్ర ప్రభుత్వం కేటాయించింది. ఇందుకోసం కోసం ప్రత్యేక కమిటీని వేసి.. ఆ కమిటీ సూచనల ప్రకారం కేటాయింపులు చేశారు. అయితే ఏపీకి వెళ్లాల్సిన కొందరు ఐఏఎస్ అధికారులు ఆ నిర్ణయానికి వ్యతిరేకంగా కేంద్ర పరిపాలనా ట్రిబ్యునల్.. క్యాట్‌ను ఆశ్రయించారు. దాంతో క్యాట్‌లో పిటిషన్ వేసిన ఆఫీసర్లకు అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయి. ఇదే విధంగా తెలంగాణకు వెళ్లాల్సిన అధికారులు సైతం వెళ్లకుండా క్యాట్‌ను వెళ్లి ఏపీలో విధులు నిర్వహిస్తున్నారు. ఈ తరహా పిటిషన్లను కేంద్ర ప్రభుత్వం, ఆఖు హైకోర్టులో సవాల్ చేసింది. మొత్తం15 మంది ఐఏఎస్, ఐపీఎస్ లపై కోర్టులో విచారణ జరుగుతోంది.ఇటీవల సీనియర్ ఐఏఎస్ సోమేష్‌కుమార్ విషయంలో హైకోర్టులో స్పష్టమైన తీర్పు ఇచ్చింది. అప్పీలుకు వెసులుబాటు చిక్కలేదు. తీర్పు వచ్చిన కొన్ని గంటల్లోనే సోమేష్‌కుమార్‌ను ఏపీకి వెళ్లాలని ఆఖు కూడా ఆదేశాలు జారీ చేసింది. దాంతో సోమేష్‌కుమార్ ఏపీకి వెళ్లక తప్పలేదు. ఇప్పుడు మిగతా అధికారులపై ఫోకస్ మళ్లింది. వారి సంగతి ఏంటి అని చర్చిస్తున్నారు. ఆ అధికారులు కూడా వెళ్లక తప్పదనే అభిప్రాయం అధికారవర్గాల్లో ఉంది.సోమేష్ కుమార్ కాకుండా తెలంగాణలో పనిచేస్తున్న మరో ఐదుగురు ఏఐాలు ఏపీకి వెళ్లాల్సింది ఉంది. వారిలో వాకాటి కరుణ, వాణి ప్రసాద్, రోనాల్డ్‌రాస్, ప్రశాంతి, ఆమ్రపాలి ఉన్నారు. వీరిలో వాకాటి కరుణ విద్యాశాఖ కార్యదర్శిగా కొనసాగుతున్నారు. వాణి ప్రసాద్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ సెక్రటరీగా పనిచేసి ప్రస్తుతం ఉన్నారు. రోనాల్ రాస్ ఆర్థిక శాఖలో పనిచేస్తున్నారు. ప్రశాంతి అటవీశాఖలో ఉన్నారు. సోమేష్‌కుమార్ విషయంలో హైకోర్టు తీర్పు చూశాక.. తమ విషయంలోనూ అదే జరుగుతుందని ఈ అధికారులు అనుకుంటున్నారట. ఈ రోజు కాకున్నా.. రేపైనా ఏపీకి వెళ్లక తప్పదని మానసికంగా సిద్ధమైనట్టు సమాచారం. రాష్ట్ర ప్రభుత్వం కూడా చేసేది ఏమీ ఉండబోదని.. కోర్టు కేసులను అధికారులు వ్యక్తిగత హోదాలోనే ఎదుర్కోవాలి? కోర్టు ఖర్చులు సొంతంగానే భరించాలి. ఇప్పుడు తీర్పు తమకు అనుకూలంగా వస్తుందనే నమ్మకం కూడా పోయిందని వాళ్లు అనుకుంటున్నారట. ఏపీలో పనిచేస్తున్న తెలంగాణ కేడర్ అధికారులు కూడా పెట్టేబేడా సిద్ధం చేసుకోవాల్సిందేనని సచివాలయ వర్గాలు అభిప్రాయ పడుతున్నాయి.

# ఫ్లోటింగ్ జెట్టి ఆధునీకరణపై అసంతృప్తులు

విశాఖపట్టణం, జనవరి 19, విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో రూ.150 కోట్లతో ఫ్లోటింగ్ జెట్టీ నిర్మాణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సన్నాహాలు చేస్తున్నాయి. ఆధునీకరణ పనుల పేరుతో వేలాడే జెట్టీలను నిర్మించి ప్రమాదాలుగనక చోటుచేసుకుంటే ఆ వంకతో అక్కడ నుంచి శాశ్వతంగా మత్స్యకారులను తరలించే ఆలోచన దీని వెనుక ఉన్నట్లు విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఫింగర్ జెట్టీలు నిర్మించాలని మత్స్యకారులు కోరుతుండగా ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణానికి డిపిఆర్ సిద్ధమైంది. దీనిపై మత్స్యకారుల అభిప్రాయాలు తీసుకోకుండానే కేంద్ర, రాష్ర ప్రభుత్వాలు ముందుకు వెళ్లాలని చూస్తున్నాయి. దీనివల్ల తమకు ఉపయోగం ఉండదని మత్స్యకారులు చెప్తున్నారు. విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 11 జెట్టీలు ఉన్నాయి. ఇవి మత్స్యకారులకు ఎంతోగానే ఉపయోగపడుతున్నాయి. పెరిగిన అవసరాల దృష్ట్యా ఇవి చాలడం లేదు. దీంతో, కొత్త జెట్టీల నిర్మాణం తెరపైకి వచ్చింది. అప్పట్లో రూ.40 కోట్లతో డిపిఆర్ తయారైంది.గత టిడిపి ప్రభుత్వం రూ.23 కోట్లకు పాలనా ఆమోదం తెలిపింది. ఇందులో కేంద్రం ఇవ్వాల్సిన 50 శాతం నిధులు ఇవ్వకపోవడం, రాష్ట్ర ప్రభుత్వం కూడా ఒత్తిడి చేయకపోవడంతో ఆచరణ రూపం దాల్చలేదు. కేంద్రంలో అధికారంలోన్న బిజెపి ప్రభుత్వం జెట్టీల విషయంలో తన విధానాన్ని మార్చుకుంది. ఫ్లోటింగ్ జెట్టీల నిర్మాణంపై వైపు మొగ్గు చూపుతోంది. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం ఏర్పడ్డాక 2019లో వీటిపై మళ్లీ చర్చ మొదలైంది. అప్పటి కేంద్ర షిప్పింగ్ శాఖ మంత్రి గిరిధర్ సింగ్ విశాఖ హార్బర్‌కు విచ్చేసి రూ.100 కోట్లతో ప్రణాళికలు తయారు చేసి వెళ్లిపోయారు. కానీ, ఒక్క రూపాయి విడుదల కాలేదు. ఈలోగా 2022లో ఈ డిపిఆర్ రూ.150 కోట్లకు ఎగబాకింది. విశాఖ ఫిషింగ్ హార్బర్ పక్కనే ప్రయివేట్ విసిటిపిఎల్ విస్తరణ బెర్తు ఏర్పాటు కావడంతో ప్రయివేట్ వ్యాపారుల లాభార్జనే ధ్యేయంగా ఫింగర్ జెట్టీకి కాకుండా ఫ్లోటింగ్ జెట్టీ దిశగా పాలకులు అడుగులు వేస్తున్నారు. 20 ఏళ్లుగా ఒక్క వెసెల్‌ను కూడా తీయడానికి కృషి చేయలేదు.విశాఖ ఫిషింగ్ హార్బర్‌లో 700 వరకూ మెకనైజ్డ్ (ఆధునిక బోట్లు), మరో మూడు వేల వరకూ చిన్నచిన్న బోట్లూ ఉన్నాయి. మొత్తంగా 15 వేల మంది మత్స్యకారులు ఈ హార్బర్‌పై ఆధారపడి జీవిస్తున్నారు. డ్రైయింగ్ ప్లాట్‌ఫారాలు, కోల్డ్ స్టోరేజీ, శానిటేషన్ అభివృద్ధి జరగాలని కోరుకుంటున్నారు. 200 బోట్ల కోసం మాత్రమే గతంలో 11 జెట్టీలను నిర్మించారు. ఓ వైపు బోట్లు సంఖ్య పెరుగుతున్నా జెట్టీల సంఖ్య పెరగలేదు. మరోవైపు ఉన్న జెట్టీల్లో కొన్నింటిపై కోస్ట్‌గార్డ్‌ల పెత్తనం ఉండడంతో మత్స్యకారులకు అవస్థలు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో బోట్ల నిలుపుదలకు ఫిషింగ్ హార్బర్‌లో స్థలాభావం పెద్ద సమస్యగా మారింది. మత్స్యసంపదను సముద్రం నుంచి వేగంగా తెచ్చుకుని అమ్ముకోవడం, రవాణాకు అనువుగా ఉండేలా ఆధునీకరణ జరగాలని, కొత్తగా ఫింగర్ జట్టీలు నిర్మించాలని మత్స్యకారులు ఎప్పటి నుంచో కోరుకుంటున్నారు. ఫ్లోటింగ్ జెట్టీలతో సమస్యలు తలెత్తనున్నాయని, దీనిపైకి 30 మంది మత్స్యకారులు వెళితే జెట్టీ మునిగిపోవడం ఖాయమని మత్స్యకార సంఘం నాయకులు చంద్రశేఖర్ తెలిపారు. ఫింగర్ జట్టీపైకి వందమంది వెళ్లినా ఏమీకాదని పేర్కొన్నారు. కనీసం బోట్ల యజమానులతో సమావేశం నిర్వహించి ఫ్లోటింగ్ హార్బర్ జెట్టీపై అభిప్రాయం తీసుకోలేదని ఆయన అంటున్నారు.

# ఈ క్రాప్ పై దిశా నిర్దేశం...

విజయవాడ, జనవరి 19, రబీలో రైతులకు విత్తనాలు, ఎరువులకు ఇబ్బంది రాకుండా జగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులకు సీఎం జగన్ ఆదేశించింది. ఆర్బీకేల ద్వారా రైతులకు ఎరువులు అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. వ్యవసాయశాఖపై క్యాంపు కార్యాలయంలో సమీక్ష నిర్వహించిన సీఎంకు... ఆహార ధాన్యాల ఉత్పత్తి, సేకరణపై అధికారులు నివేదిక అందించారు. 2014?19 మధ్య ఆహార ధాన్యాల సగటు ఉత్పత్తి 153.95 లక్షల మెట్రిక్ టన్నులు ఉంటే.. 2019?20 నుంచి 2022?23 ఖరీఫ్ వరకూ సగటు ఆహారధాన్యాల ఉత్పత్తి 166.09 లక్షల మెట్రిక్ టన్నులుగా ఉందని సీఎంకు వివరించారు అధికారులు. రబీకి సంబంధించి ఇ?క్రాప్ బుకింగ్ ఫిబ్రవరి 20 నుంచి ప్రారంభిస్తామని వెల్లడించిన అధికారులు, మార్చి మొదటి వారంలో తుది జాబితా ప్రకటిస్తామన్నారు. దీనికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలన్న సీఎం, ఆర్బీకేల స్థాయిలో కమ్యూనిటీ హైరింగ్ సెంటర్లు, కిసాన్ డ్రోన్లు, రైతులకు 50శాతం సబ్సిడీతో వ్యక్తి గత వ్యవసాయ పరికరాల పంపిణీపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. ఈ ఏడాది మార్చి, మే?జూన్ నెలల్లో ఈ కార్యక్రమాలను అమలు చేస్తామని అధికారులు తెలిపారు. 2వేల డ్రోన్లను పంపిణీ చేసే దిశగా కార్యాచరణ రెడీ చేసినట్టు వివరించారు. తొలివిడతగా రైతులకు 500 డ్రోన్లు ఇస్తామని తెలిపిన అధికారులు, గత డిసెంబరు నుంచే డ్రోన్ల వినియోగంపై శిక్షణ ప్రారంభించామని పేర్కొన్నారు. శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లు ఇస్తున్నామన్న అధికారులు, ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ యూనివర్శిటీ ద్వారా శిక్షణ కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఈ శిక్షణ కార్యక్రమాలను మరింత ఉద్ధృతం చేయాలని జగన్ దిశానిర్దేశం చేశారు. గతంలో చెప్పినట్టుగా ప్లాంట్ డాక్టర్ కాన్సెప్ట్‌పై కార్యాచరణ, సాయిల్ టెస్టింగ్ ప్రతి ఏటా ఏప్రిల్ లో జరిగేలా ప్లాన్ చేయాలని అధికారులకు సీఎం జగన్ సూచించారు. పరీక్ష అయిన తర్వాత సర్టిఫికెట్లను రైతులకు ఇవ్వాలని, ఫలితాలు ఆధారంగా ఎలాంటి పంటలు వేయాలన్నదానిపై మార్గనిర్దేశం చేయాలని అన్నారు. దీని వలన పంటకు అవసరమైన పోషకాలను సూచించాలన్నారు. నియోజకవర్గాల వారీగా ఏర్పాటు చేస్తున్న ల్యాబుల్లో వీటి పరీక్షలు వెంటనే జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. భవిష్యత్తులో ప్రతి ఆర్బీకేలో సాయిల్ టెస్ట్ పరికరాలు ఉంచాలన్న సీఎం, దీనికి సంబంధించి శిక్షణ కార్యక్రమాలను కూడా రూపొందించుకోవాలన్నారు. ప్రతి గ్రామంలో సాయిల్ టెస్టింగ్ తర్వాత మ్యాపింగ్ జరగాలన్నారు సీఎం. దీనివల్ల ఎరువులు, రసాయనాల వినియోగం అవసరాల మేరకే జరుగుతుందని, రైతులకు పెట్టబడులు ఆదా అవడంతోపాటు, కాలుష్యం తగ్గుతుందన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. మొదటిసారిగా గన్నీబ్యాగుల డబ్బులు, రవాణా ఖర్చులు రైతులకు ఇచ్చినట్టు సీఎంకు అధికారులు వివరించారు. ఇప్పటికే రైతులకు 89శాతం చెల్లింపులు జరిగాయని పేర్కొన్నారు. ఇప్పటి వరకు రూ.5,373 కోట్లు విలువైన ధాన్యాన్ని సేకరించామని వెల్లడించారు. ఇ?క్రాప్ డేటా మేరకు ధాన్యం కొనుగోలు చేయాలని అధికారులకు సీఎం ఆదేశించారు. మాండస్ తుపాను వల్ల పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీపై విత్తనాలు అందించామని అధికారులు సీఎంకు వివరించారు. అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంగా 2023ను ప్రకటించినందున చిరుధాన్యాల వినియోగంపై కార్యాచరణ రూపొందించామని తెలిపారు.

# ఇండియన్ జేమ్స్‌బాండ్,సర్జికల్ స్ట్రైక్ సృష్టికర్త, శత్రుదేశాల పాలిట సింహస్వప్నం

జాతీయ భద్రతా సలహాదారు అజీత్ దోవల్

-నేడు ఆయన జన్మదినం



అజిత్ దోవల్...మన దేశంలో భద్రత పరంగా ఎక్కడ ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి చప్పున గుర్తుకు వచ్చే వ్యక్తుల్లో అజిత్ దోవల్ అగ్రశ్రేణిలో నిలుస్తారు. చొరబాట్ల నిరోధంలోనైనా, విమానాలను బలవంతంగా దారి మళ్లించి ముష్కరుల పని పట్టడంలోనైనా, ఉగ్రవాదుల పీచమణచడంలోనైనా ఆయనది అందెవేసిన చేయి. గూఢచర్య వ్యవహారాల్లో మహా దిట్ట. మూడోకంటికి తెలియకుండా పని చక్కబెట్టేయడంలో నేర్పరి. అందుకే ప్రధాని నరేంద్రమోదీ ఈ విశ్రాంత ఐపీఎస్ అధికారిని ఏరికోరి మరీ తమ ప్రభుత్వంలో 'జాతీయ భద్రత సలహాదారు' (ఎన్ఎస్ఏ)గా నియమించుకున్నారు. అజిత్ కుమార్ దోవల్ : సర్జికల్ స్ట్రైక్స్ వ్యూహకర్త కేరళ కేడర్ ఐ.పి.ఎస్.గా ఉద్యోగ ప్రస్థానంమిజోరం, పంజాబ్లో చొరబాట్లపై ఉక్కుపాదం"ఆపరేషన్ బ్లూస్టార్' జరిగినప్పుడు పాకిస్థాన్ గూఢచారిగా నటించి ఉగ్రవాదుల పన్నాగాలు తెలుసుకున్న దోవల్౧ కాందహార్ హైజాక్ ఉదంతంలో ముష్కరులతో చర్చలు జరిపిన వారిలో ప్రముఖుడుమన దేశంలో చోటుచేసుకున్న 15 హైజాక్ లో బందీల విడుదలలో కీలక పాత్ర ౧ 1998లో కీర్తిచక్ర పురస్కారం అందుకున్న తొలి ఐ.పి.ఎస్. అధికారిరాష్ట్రపతి పోలీసు పతకం సహా అనేక పతకాలు౧ సిక్కింను మన దేశంలో విలీనం చేయడంలో కీలక పాత్ర౧ ఇస్లామాబాద్లో ఆరేళ్ల పాటు భారత హైకమిషనర్గా బాధ్యతలు, అనంతరం లండన్ హైకమిషనర్గా బాధ్యతలుపాకిస్థాన్లో ఏడేళ్లపాటు అజ్ఞాతం౧ కాశ్మీర్లో అనేకమందిని వేగులుగా నియమించుకోవడంలో కీలక పాత్ర..ఎన్ఎస్ఏగా బాధ్యతలు చేపట్టాక ఇరాక్ బందీల నుంచి భారతీయ నర్సులను సురక్షితంగా విడిపించడంలో కీ రోల్దోవల్ పూర్తి పేరు అజిత్ కుమార్ దోవల్. ప్రస్తుత ఉత్తరాఖండ్‌లోని పౌరీగర్వాల్‌లో 20.01.45న బ్రాహ్మణ కుటుంబంలో పుట్టారు. ఆయన తండ్రి సైన్యంలో సేవలందించారు. 1968లో కేరళ కేడర్ ఐ.పి.ఎస్.గా ఉద్యోగ ప్రస్థానం ప్రారంభించిన ఆయన అనేక చోట్ల విశిష్ఠ సేవలందించారు. మిజోరం, పంజాబ్‌లలో చొరబాట్లపై ఉక్కుపాదం మోపారు. మిజో నేషనల్ ఫ్రంట్ వెన్ను విరిచేశారు. పంజాబ్ స్వర్ణ దేవాలయంలో 'ఆపరేషన్ బ్లూస్టార్' జరిగినప్పుడు ఆయన పాకిస్థాన్ గూఢచారిగా నటించి, ఉగ్రవాదుల పన్నాగాలు సహా కీలక సమాచారం తెలుసుకుని రాగలిగారు.1996లో అంతర్జాతీయంగా సంచలనం సృష్టించిన కాందహార్ విమాన బలవంతపు దారిమళ్లింపు (హైజాక్) ఉదంతంలో ముష్కరులతో చర్చలు జరిపిన వారిలో ఆయనొకరు. 1971 నుంచి 1999 వరకు మన దేశంలో చోటుచేసుకున్న 15 హైజాక్‌లలోనూ బందీల విడుదలలో ఆయన పాత్ర ఉంది. అంతటి వ్యూహకర్త ఆయన. శాంతి సమయంలో అత్యంత విశిష్ఠ సేవలందించిన సైనికాధికారులకు ఇచ్చే కీర్తిచక్ర పురస్కారాన్ని 1988లో ఓ ఐ.పి.ఎస్. అధికారిగా ఆయన అందుకున్నారు. అలా పొందిన తొలి అధికారి ఆయనే. రాష్ట్రపతి పోలీసు పతకం సహా అనేక పతకాలు ఆయన్ని వరించాయి. సిక్కింను మన దేశంలో విలీనం చేయడంలోనూ దోవల్ తనవంతు పాత్ర పోషించారు. ఇస్లామాబాద్‌లో ఆరేళ్ల పాటు భారత హైకమిషనర్‌గా వ్యవహరించారు. తర్వాత లండన్ హైకమిషనర్‌గా వెళ్లారు. భారత నిఘా విభాగానికి డైరెక్టర్‌గా ఉంటూ 2005లో ఉద్యోగ విరమణ చేశారు. పాకిస్థాన్‌లో ఏడేళ్లపాటు అజ్ఞాతంలో గడిపిన ఆయన వివాదాస్పద కశ్మీర్ ప్రాంతంలో అనేకమందిని వేగులుగా నియమించుకోవడంలో పోషించిన పాత్ర చిన్నదేం కాదు. ఎన్ఎస్ఏగా బాధ్యతలు చేపట్టాక ఇరాక్ బందీల నుంచి భారతీయ నర్సులను సురక్షితంగా విడిపించడంలో సహా అనేక అంశాల్లో చెప్పుకోదగ్గ సేవలు అందిస్తూ వచ్చారు. తాజాగా నిఘా సంస్థలు ఇచ్చిన సమాచారాన్ని సైన్యంతో పంచుకుని, పీవోకేపై గుట్టుచప్పుడు కాకుండా సైనిక దాడులు విజయవంతంగా జరిగేందుకు ఆయన నేతృత్వం వహించారు.

# ప్లాస్టిక్ నిషేధం మాటలేనా



అనంతపురం, జనవరి 19, ఉమ్మడి అనంతపురం జిల్లాలో అనంతపురం కార్పోరేషన్‌తో పాటు హిందూపురం, పుట్టపర్తి, ధర్మవరం, మడకశిర, పెనుకొండ, రాయదుర్గం, తాడిపత్రి, గుంతకల్లు, గుత్తి, కళ్యాణదుర్గం, మున్సిపాలిటీలలో ప్లాస్టిక్ నిషేధం అమలులో ఉంది. ఈ పట్టణాల్లో దాదాపు 10.45 లక్షల జనాభా ఉంది. రోజూ 422 టన్నుల చెత్త సేకరిస్తున్నారు. ఈ చెత్తలో సుమారుగా 68 టన్నులు ప్లాస్టిక్ వ్యర్థాలు ఉన్నాయని అధికారులే తెలిపారు. అంటే నెలకు 1,845 టన్నులు, ఏడాదికి సరాసరి 22 వేల టన్నులకు పైగా ప్లాస్టిక్ వినియోగిస్తున్నట్లు స్పష్టమవుతోంది. గ్రామాల్లో వినియోగం సరేసరి. సుప్రీంకోర్టు తీర్పుమేరకు 50 మైక్రాన్ల కంటే తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగిస్తే పురపాలక శాఖ అధికారులు దాడులు చేసి జరినామా వేయవచ్చు. రూ.500 నుంచి రూ.5 వేలకుపైగా అపరాధ రుసుం విధించవచ్చని అధికారులే చెబుతున్నారు. అయినా దాడులు నామమాత్రంగానే జరుగుతున్నాయి.ఉమ్మడి అనంతపురం జిల్లాలో అన్ని పురపాలక సంఘాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో అన్ని సచివాయాల్లో పర్యావరణానికి ప్రత్యేక కార్యదర్శిని ప్రభుత్వం నియమించినప్పటికీ ప్లాస్టిక్ నిషేధం పూర్తి స్థాయిలో అమలు కావాడం లేదు. అక్కడక్కడ పురపాలక సంఘాల్లో సచివాలయ పర్యావరణ కార్యదర్శులు బృందంగా ఏర్పడి దాడులు నిర్వహించి, ప్లాస్టిక్‌ను పట్టుకున్నప్పటికీ వారికి విధించే జరిమానాలు తక్కువ ఉండడంతో వ్యాపారులు ప్లాస్టిక్ నిషేధాన్ని పాటించడం లేదు. నిషేధాన్ని కఠినంగా అమలు చేయడంలో పర్యావరణ కార్యదర్శులు నిర్లక్ష్యం విడిచి దాడులు నిర్వహిస్తే తప్పా పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ నిషేధం అమలు కాని పరిస్థితి కన్పిస్తోంది.ప్లాస్టిక్ వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పారేస్తున్నారు. మురుగు కాల్వల్లో వేయడం వల్ల కాలువలకు అడ్డంపడి మురుగు రోడ్లపైకి చేరుతోంది. కల్వర్టులకు అడ్డంగా చేరి వర్షం వస్తే రోడ్లు చెరువుల్లా మారుతున్నాయి. దుకాణదారులు డ్రెయినేజీలపై బండలు వేయడంతో వాటి కింద ప్లాస్టిక్ ఇరుక్కుపోయి పారిశుధ్య సమస్యలు తలెత్తుతున్నాయి. 50 మైక్రాన్ల లోపు ప్లాస్టిక్ వినియోగం నిషేధం ఉన్నా.. అమలు చేయడంలో పురపాలక యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందనే ఆరోపణలున్నాయి. ప్లాస్టిక్ వాడకం వల్ల భూతాపం పెరుగుతుందని పలు అధ్యయనాలు నిగ్గుతేల్చాయి. ప్లాస్టిక్ క్యారీ బ్యాగుల్లోని ఆహార పదార్థాలు తినడం వల్ల ప్రమాదకరమైన 'కార్సినోజన్లు' శరీరంలో చేరి క్యాన్సర్‌కు దారితీస్తుందని వైద్యులు చెబుతున్నారు. ఇంతటి నష్టాన్ని చేకూర్చే ప్లాస్టిక్ వినియోగించకుండా ఉండేలా ప్రజల్లో అధికారులు చైతన్యం తీసుకురావాల్సి ఉందని పలువురు సూచిస్తున్నారు.ప్లాస్టిక్ వినియోగం ఆరోగ్యానికి ప్రమాదకరమని, వాతావరణంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిసినా దాని వినియోగం మాత్రం తగ్గడం లేదు. 50 మైక్రాన్స్ కన్నా తక్కువ ఉన్న ప్లాస్టిక్ వినియోగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిషేధించింది. దీనిని పక్కాగా అమలు చేయాల్సిన అధికార యంత్రాంగం నిర్లక్ష్యం కారణంగా పట్టణ వీధులు, మురుగకాలువలు ప్లాస్టిక్ కూపాలుగా మారుతున్నాయి. రోగాలు పెంచుతున్నాయి. ప్లాస్టిక్‌ను భూమిలో వేస్తే నేల కలుషితమవుతోంది. కాలిస్తే విషవాయువులు వాతావరణంలో కలిసి పర్యావరణం దెబ్బతింటోంది. జీవ మనుగడపై దుష్ప్రభావం కలిగించే ప్లాస్టిక్ నిషేధంలో నగర, పురపాలక సంస్థలు వైఫల్యం చెందాయనే ఆరోపణలు విన్పిస్తున్నాయి

# ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ?4కోట్ల 7లక్షల 72వేల రూపాయల లబ్ధి

నంద్యాల నంద్యాల ఎమ్మెల్యే శిల్పా నివాసం లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిపొందిన 13 మంది లబ్దిదారులకు నేడు 13 లక్షల 5వేల రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కులు లబ్దిదారులకు పంపిణీ చేశారు అందులో ముక్యంగా నంద్యాల పట్టణానికి చెందిన ఎస్ఎన్ సుకుర్ కుమార్తె సల్మా కు చెవి వెనుక భాగంలో ఆపరేషన్ చేయడం జరిగింది ఇంతటి సహకారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి మరియు నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈసందర్భంగా ఎమ్మెల్యే శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారింది .ఆరోగ్య శ్రీ సేవాలు కిందికి రాని వైద్యానికి ఈ పథకం ఆపన్నహస్తంలా నిలుస్తుంది అని, మధ్యతరగతి కుటుంబాలు తమ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న ఎంతోమందికి ఈ పథకం ద్వారా ఆదుకుని వారి ప్రాణాలు కాపాడుతున్నా ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారుముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గానికి రూ.4కోట్ల 7లక్షల 72వేల రూపాయల లబ్ది చేకూరిందని అన్నారు.

# కంటి వెలుగు రెండవ విడత కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే పెద్ది

నర్సంపేట వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణము లో 2 వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రారంభించారు. ప్రభుత్వం తలపెట్టిన కంటి వెలుగు వంటి బృహత్తరమైన కార్యక్రమాన్ని అందరూవినియోగించుకోవాలన్నారు.నియోజవర్గంలో రోజుకు 15 క్యాంపులు నిర్వహించడం జరుగుతుందనీ, కంటి వెలుగు 2వ విడత ప్రపంచ రికార్డ్ లోకి ఎక్కుతుందని హర్షం వ్యక్తం చేశారు.నియోజక వర్గంలో 100 పని దినాలలో కంటి వెలుగు క్యాంప్ లు నిర్వహించడం జరుగు తుందన్నారు. మొత్తం నియోజక వర్గంలో 1099 క్యాంప్ లు నిర్వహించడం జరుగు తుందనీ,.కంటి అద్దాలు కూడా అందుబాటులో ఉన్నవి వెంటనే వారికి ఇవ్వడం జరుగు తుందన్నారు. ఈ సదవకాశాన్ని పట్టణంలోని ప్రజలు వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజనీకి షన్, టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు వెంకటనారాయణ, ఓడి సి ఎం ఎస్ చైర్మన్ గుగులోతు రామస్వామి నాయక్, డాక్టర్ లెక్కల విద్యాసాగర్, మరియు పట్టణ బిఆర్ఎస్ కౌన్సిలర్లు,నాయకులు, కార్యకర్తలు, అదికారులు పాల్గొన్నారు.

# విద్యుత్ లోటును ప్రభుత్వమే సబ్సిడీగా భరించాలి

నగర కార్యదర్శి రామమోహన్

కడప రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్తు భారాలను తక్షణమే ఆపకపోతే మరో విద్యుత్ ఉద్యమం చేయాల్సి వస్తుందని సీపీఎం నగర కార్యదర్శి రామమోహన్ పేర్కొన్నారు. గురువారం నగరంలోని మహావీర్ సర్కిల్ వద్ద ఉన్న విద్యుత్ భవన్ ఎదుట సిపిఎం కడప నగర కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికే రకరకాల పేర్లతో కరెంట్ చార్జీల భారం వేస్తోందన్నారు.విద్యుత్ పంపిణీ సంస్థలు సరఫరా వ్యయం, టారిఫ్ ఆధారంగా గుర్తించిన లోటును రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీగా పరిగణించాలని డిమాండ్ చేశారు.ఈ లోటును గతంలో 9500 కోట్లు భరించిన విధంగానే ప్రస్తుతం ఉన్న లోటు 13 వేల కోట్ల రూపాయలను కూడా భరించాలని ఆయన డిమాండ్ చేశారు.విద్యుత్ రంగ సంస్కరణల అమలు కారణంగా పెట్రోల్, గ్యాస్, డీజిల్ ధరల లాగానే విద్యుత్ చార్జీలు కూడా రోజురోజుకు పెరిగే అవకాశం కనిపిస్తోందన్నారు.దీని కారణంగా వినియోగదారుడి మీద అదనపు భారం పెరిగే అవకాశం ఉందన్నారు.విద్యుత్ నియంత్రణ సంస్థ నిర్వహిస్తున్న బహిరంగ విచారణలో రానున్న కాలంలో టారిఫ్ ల ఆధారంగా భారం పడకుండా చూడాల్సిన అవసరం ఉందన్నారు.ప్రతి ఇంటికి స్మార్ట్ ప్రిపేయిడ్ మీటర్లు, ప్రతి పంప్ సెట్ కు మీటర్లు బిగించాలనే ప్రతిపాదన ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.ఎస్సీ, ఎస్టీలకు ఇస్తున్న విద్యుత్ రాయితీని కొనసాగించాలని లేనిపక్షంలో పోరాటాలు తీవ్రతరం చేయాల్సి వుంటుందని ఆయన హెచ్చరించారు.విద్యుత్ చార్జీల భారం అడ్డగోలుగా వేస్తే రానున్న కాలంలో రెండో దశ విద్యుత్ ఉద్యమం ప్రారంభించాల్సి ఉంటుందని ఆయన హెచ్చరించారు.ఈ విధానాలకు వ్యతిరేకంగా ప్రజానీకం పోరాటాలకు కలిసి రావాల్సిందిగా ఆయన విజ్ఞప్తి చేశారు.అవసరమైతే అన్ని రాజకీయ పార్టీలతో కలిపి ఐక్యంగా పోరాటాన్ని తీవ్రతను చేస్తామని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దస్తగిరి రెడ్డి, పార్టీ నగర కార్యదర్శివర్గ సభ్యులు చంద్రారెడ్డి, ఓబులేసు, మహబూబ్ తార, వినోద్ కుమార్, రమణమ్మ, రాజమణి, నారాయణరెడ్డి, గోపాల కృష్ణయ్య, ఒబులయ్య, సుబ్బరాయుడు, జాఫర్ సురేంద్ర, దిలీప్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా కవి యోగి వేమన

కలెక్టర్ వి. విజయ్ రామరాజు

కడప సామాన్యులకు సైతం అర్థమయ్యే భాషలో తెలుగును వర్ణించిన ప్రజాకవి యోగి వేమన అని, తెలుగు సాహితీ రంగానికి ఆయన అందించిన పద్యాలు గొప్ప సంపదని.. జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అన్నారు.గురువారం కలెక్టరేట్ లోని వీసీ హాలులో యోగి వేమన జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు అధ్యక్షతన ఘనంగా నిర్వహించా రు. ఈ కార్యక్రమానికి జేసీ సాయి కాంత్ వర్మ తో పాటు డిఎఫ్ఓ సందీప్ రెడ్డి ,యోగి వేమన విశ్వవిద్యాలయం లలిత కళల ప్రొఫెసర్ మల్లికారున రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ వి.విజయ్ రామరాజు మాట్లాడుతూ... ఆటవెలది పద్యాల రూపంలో సామాన్య ప్రజానీకానికి అర్థమయ్యే వాడుక భాషలో అద్భుతమైన కవిత్వం అందించి సామాజిక రుగ్మతలపై, సమాజ సంస్కరణకు కృషి చేసిన గొప్ప దార్శనికుడు వేమన అని అన్నారు. తెలుగు సాహిత్య, సామాజిక చరిత్రలో తనదైన ముద్ర వేసిన అరుదైన స్థానం పొందిన మహనీ యుడని కొనియాడారు. భాషను, భావాన్ని ప్రజలకు చేరువ చేసిన ఘనత ఆయనకే దక్కుతుంద న్నారు.వేమన ప్రతి రంగాన్ని నిశితంగా పరిశీలించి నాటి సమాజంలో జరిగే అక్రమాలపై తనదైన శైలిలో నిర్భయంగా నిజాయితీగా వర్ణించారని అన్నారు.ప్రతి ఒక్కరు వ్యక్తిగత జీవితంలో కుటుంబంతో సంతోషంగా ఉంటే ఉద్యోగ విషయాల్లో కూడా సంతోషంగా పనిచేయగలుగుతామని పేర్కొన్నారు. వేమన ఆవిష్కరించిన నైతిక విలువలను యువత ఆదర్శంగా తీసుకొని నవ సమాజ సంస్కరణలో ప్రతి ఒక్కరు భాగస్వామ్యం కావాలని పేర్కొన్నారు.అంతకుముందు యోగి వేమన చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ వి. విజయ్ రామరాజు,జేసీ సాయి కాంత్ వర్మ, ఇతర అధికారులు ఘనంగా పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్వో గంగాధర్ గౌడ్, జిల్లా పర్యాటక అధికారి మల్లికారున రెడ్డి, జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు .

# ఆపదలో ఆదుకునే ప్రాణదాతలు.. ఈనాడువేమో పరమ చీపు రాతలు

గుంటూరు: టీడీపీ అనుకూల మీడియా దేన్నీ వదలడం లేదు. సీఎం వైఎస్ జగన్ సారథ్యంలోని సంక్షేమ ప్రభుత్వంపై విషం చిమ్మడమే ధ్యేయంగా పెట్టుకుంది యెల్లో మీడియా.అందునా చంద్రబాబు-రామోజీల ఈనాడు మరీ దారుణం. అందుకే లేనిది ఉన్నట్లు కథనాలు అల్లేసుకుని.. వాటిని తమ మీడియాలో ప్రచురించుకుని ఆనందం పొందుతున్నారు. అయితే వాస్తవాలు వెలుగు చూస్తుండడంతో.. నాలుక కర్చుకోవడం ఈనాడు వంతు అవుతోంది. తాజాగా 'ఆపదలో అంబులెన్స్' అంటూ ప్రభుత్వ అంబులెన్స్ సర్వీసులపై ఈనాడు ఓ కథనం ప్రచురించింది. పైగా అంబులెన్స్‌లు టైంకి రావడం లేదంటూ, మూలనపడ్డాయంటూ అందులో లేనిపోని పైత్యాన్ని ప్రదర్శించింది. అయితే.. వాస్తవం ఏంటంటే.. 108 సర్వీస్ ద్వారా నెలకు లక్ష దాకా ప్రాణాలు కాపాడగలుగుతోంది ప్రభుత్వం. పూర్తి వివరాలను పరిశీలిస్తే.. 108సర్వీస్‌కు సంబంధించిన అంబులెన్స్‌లు 768 ఉన్నాయి. వీటిలో ప్రస్తుత ప్రభుత్వం 432 అంబులెన్స్‌లను కొత్తగా కేటాయించినవే ఉన్నాయి. వీటి సేవల్లోనూ ఎలాంటి అవాంతరాలు ఎదురు కావడంలేదు. గ్రామీణ ప్రాంతాల్లో.. నిబంధనల ప్రకారం అయితే 20 నిమిషాల్లో, అర్బన్ ఏరియాల్లో 15, గిరిజన ప్రాంతాల్లో 30 నిమిషాల్లో 108 సేవలు అందుబాటులో ఉండాలి. కానీ, తాజా లెక్కలను పరిశీలిస్తే.. కేవలం 16, 14, 22 నిమిషాల్లో సేవలను అందించేందుకు అందుబాటులో ఉంటోంది 108 సర్వీసెస్. గమ్యస్థానం మరీ దూరంగా ఉండడం, ప్రత్యేక పరిస్థితుల్లో తప్పించి ఈ వాహనాలు త్వరగతినే సేవలను అందిస్తున్నాయి.నాడు-నేడుగత ప్రభుత్వంలో.. 440కి గానూ 336 అంబులెన్స్‌లు మాత్రమే రోడ్డెక్కేవి. లక్షా ఇరవై వేల జనాభాకు ఒక అంబులెన్స్ సేవలు అందిచేది. 86 అంబులెన్స్‌ల్లో మాత్రమే అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ వ్యవస్థ ఉండేది. అందులో అడ్వాన్స్‌డ్ వెహికిల్ లొకేషన్ సిస్టమ్(ఎవిఎల్),మొబైల్ డాటా టర్మినెల్ కూడా ఉండేది కాదు. కానీ, ఇప్పటి ప్రభుత్వ హయాంలో.. 768 అంబులెన్స్‌లు ఉన్నాయి. డబ్ల్యూహెచ్‌వో స్టాండర్డ్స్‌కు దగ్గరగా జనాభాకు తగ్గ రీతిలో అంబులెన్స్ 74 వేలమందికి ఒకటి అందుబాటులో ఉంటోంది. అడ్వాన్స్‌డ్ లైఫ్ సపోర్ట్ అంబులెన్స్‌లు 216 ఉండగా, అందులో 130 కొత్తవి. అన్ని అంబులెన్స్‌లో మొబైల్ డాటా టర్మినెల్ ఉంది. అడ్వాన్స్‌డ్ వెహికిల్ లొకేషన్ సిస్టమ్ అంబులెన్స్‌ల సంఖ్య దాదాపుగా అన్ని అంబులెన్స్‌ల్లో ఉంది.

# విశ్వవిఖ్యాత నట సార్వభౌమ స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు 27వ వర్ధంతి

కౌతాళం మండలం తెలుగు దేశం పార్టీ కార్యాలయం లో ఎన్టీఆర్ కు నివాళులు అర్పించిన మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి

కౌతళం : దేశంలోనే బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం పని చేసిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు గారు అని మంత్రాలయం నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ ఇన్ చార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి,అన్నారు వారు కౌతాళం మండల హెడ్ క్వార్టర్ తెలుగు దేశం పార్టీ ఆఫీసు లో తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ నందమూరి తారకరామారావు 27 వ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలవమాల వేసి నివాళులు అర్పించారు అనంతరం పాలకుర్తి తిక్కారెడ్డి,మాట్లాడుతూ తెలుగు బాషా, సినిమా, రాజకీయాలు, తదితర రంగాలకు ఎనలేని కృషి చేసిన మహానుభావుడు స్వర్గీయ నందమూరి తారకరామారావు అని వారి ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు స్వర్గీయ నందమూరి తారకరామారావు పార్టీ పెట్టి తక్కువ సమయంలోనే అధికారంలోకి వచ్చి దేశములో పెను మార్పు తెచ్చి బడుగు బలహీన వర్గాల ప్రజలు కోసం పని చేసి దేశ రాజకీయాల్లో తెలుగు జాతిని అగ్ర స్థానం లో నిలబెట్టి ఈనాటికీ ప్రజలు గుండెలో స్థిరమైన స్థానం సంపాదించిన నేత ఎన్టీఆర్ మాత్రమే అని పాలకుర్తి తిక్కారెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి అడివప్ప గౌడ్, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు చెన్నబసప్ప దేని, తెలుగు రైతు జిల్లా ప్రదాన కార్యదర్శి వెంకటపతి రాజు, జిల్లా కార్యదర్శి బాపురం శివమోహను రెడ్డి, జిల్లా కార్యదర్శి కోట్రేష్ గౌడ్, బిసి సెల్ జిల్లా కార్యదర్శి కురుగోడు,టి యన్ యస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి గోతులదోడ్డి శివమూర్తి, బాపురం వెంకటరెడ్డి,రమేష్ గౌడ్,కుంటనహాళ్ళ దోడ్డన్నగౌడ్, డాక్టర్ రాజానంద్, సిద్ధు,ఏరిగేరి బసవరాజు,శివప్ప గౌడ్,ఓబులాపురం నరసింహులు,కామవరం నభిసాబ్,బదినేహాల్ నరసింహులు, ఉమేష్, యస్ సి సెల్ నాయకులు ఉరుకుంద సర్పంచ్



సురేంద్ర, జిల్లా కార్యదర్శి రాజాబాబు,ఏరిగేరి డేవిడ్,గాబ్రియేల్, ఐ టిడిపి ఉపాధ్యక్షులు మంజునాత్ దేని,దుద్ది ఉసేని, ఏరిగేరి విరేష్,తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ?4కోట్ల 7లక్షల 72వేల రూపాయల లబ్ధి..

నంద్యాల ఓఒం శిల్పా నివాసం నందు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా లబ్ధిపొందిన 13 మంది లబ్దిదారులకు నేడు 13 లక్షల 5వేల రూపాయల అఓఖీఈ చెక్కులు లబ్దిదారులకు పంపిణి చేశారు అందులో ముక్యంగా నంద్యాల పట్టణానికి చెందిన ూఔ సుకుర్ కుమార్తె ూఔ సల్మా కు చెవి వెనుక భాగంలో ఆపరేషన్ చేయడం జరిగింది ఇంతటి సహకారం అందించిన రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి కి మరియు నంద్యాల శాసనసభ్యులు శిల్పా రవి రెడ్డి కి లబ్ధిదారులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు...ఈసందర్భంగా ఓఒం శిల్పా రవి రెడ్డి మాట్లాడుతూముఖ్యమంత్రి సహాయనిధి పథకం నిరుపేదలకు వరంగా మారింది.ఆరోగ్య శ్రీ సేవాలు కిందికి రాని వైద్యానికి ఈ పథకం ఆపన్నహస్తంలా నిలుస్తుంది అని, మధ్యతరగతి కుటుంబాలు తమ వైద్య ఖర్చులకు ఇబ్బంది పడుతున్న ఎంతోమందికి ఈ పథకం ద్వారా ఆదుకుని వారి ప్రాణాలు కాపాడుతున్నా ఏకైక ముఖ్యమంత్రి జగనన్న అన్నారుముఖ్యమంత్రి సహాయనిధి నుంచి ఇప్పటివరకు నంద్యాల నియోజకవర్గానికి రూ.4కోట్ల 7లక్షల 72వేల రూపాయల లబ్ది చేకూరింది నియోజకవర్గంలో పెద్ద మొత్తంలో చెక్కుల పంపిణీకి కృషి చేస్తున్న సీఎం జూ జగన్ మోహన్ రెడ్డి గారికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు ఓఒం శిల్పా రవి రెడ్డి



# ఆత్మకూరు డిఎస్పీ, ఆర్డీఓ ని కలిసి వినతి పత్రం సమర్పించిన అట్రాసిటీ కమిటి సభ్యులు

ఆత్మకూరు..., ( జనవరి 19 గురువారం ).నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం అప్పారావు పాలెం పంచాయితీ సెక్రెటరీ బోటిక. నరసింహులుకి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్టి, ఎస్సి అట్రాసిటి కమిటీ సభ్యులు పెంచలనరసయ్య, నరేంద్ర, వైఎస్సార్ సిపి ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షులు కొండా. వెంకటేశ్వర్లు ఆత్మకూరు డిఎస్పీ కోటరెడ్డి, ఆర్డిఓ కరుణ కుమారి లకు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కొండా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ అప్పారావు పాలెం సర్పంచ్ గా ఉన్న సోమ కుమారి పంచాయతీ పాలక వర్గ సమావేశం ఉదయం 11 గంటలకు జరుపుతున్నట్లుగా అజెండాను పాస్ చేసినారు. ఆ సమావేశ సభ్యులందరూ గంగవరపు బలరాం నాయుడు భార్య చనిపోయి ఉన్నారు ఎత్తుబడుల కార్యక్రమాలు ఉన్నాయి అందువల్ల 11వ తేదీ మధ్యాహ్నం గాని 12వ తేదీ గాని పంచాయితీ పాలకవర్గ సమావేశం నిర్వహిచాలని విన్నావుంచారు , కాని సర్పంచ్ వినకుండా 11 గంటలకు సమావేశం నిర్వహించాలని పట్టుపట్టారు. ఆలస్యం గా 11:45 గంటలకు సర్పంచి సమావేశానికి హాజరయ్యారు. అలా రావడమే కాక అప్పారావు పాలెం పంచాయతీ సభ్యుడు కాని, ఊరికి సంబంధంలేని చంద్రా మల్లికార్జున నాయుడుని తీసుకురావడం జరిగిందని అతను ఆ పాలకవర్గ సమావేశాన్ని వీడియోలు చిత్రీకరిస్తూ అసభ్యకరంగా ప్రవర్తిస్తూ ఉంటే అక్కడ ఎస్సీ కమ్యూనిటీకి సంబంధించిన పంచాయితీ సెక్రటరీ బొటిక. నరసింహులు పాలకవర్గ సమావేశం జరుతుంది మీరు లోపలికి రాకూడదు ఈ విధంగా వీడియోలను తీయకూడదు అనడం జరిగిందని దాంతో కులం పేరుతో దూషించి అసభ్య పదాజాలాంతో నువ్వు ఇక్కడ ఎట్లా ఉద్యోగం చేస్తావో చూస్తాను నిన్ను చంపేస్తాని పత్రికల్లో రాయలేని పౌరుష పదజాలతో భయంకరంగా తిట్టి తోసి వేయడం జరిగిందని ఈ విషయం అక్కడ ఉండే అందరి సమక్షంలో జరిగిందని పంచాయతీ సెక్రెటరి భయాందోళనకు లోనై తనకు ప్రాణహాని ఉందని వెంటనే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగిందని మరుసటి రోజు 12వ తేదీ చంద్రా. మల్లికార్జున నాయుడు పంచాయతీ కార్యదర్శినిపై అక్కడ ఉండేటువంటి జడ్పిటిసి మీద, 80 సంవత్సరములు కలిగిన ఎంపీటీసీ మీద పాలకవర్గ సభ్యుడు శీనయ్య నాయుడు మీద సర్పంచ్ తో తప్పుడు కేసు పెట్టించారు. అసలు సంబంధం లేని చంద్రా. మల్లికార్జున నాయుడు అక్కడ భయానా వాతావరణము సృష్టించి, వీడియోలు చిత్రీకరించి నెల్లూరు కి వెళ్లి పత్రికా సమావేశం పెట్టి ఆత్మకూరు పోలీస్ స్టేషన్ లో తప్పుడు కేసులు పెట్టి ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును దుర్వినియోగం చేస్తున్నారని, అతని ప్రధాన ఎత్తుగడ జడ్పిటిసి, ఎంపీపీమీద, ఎంపిడిఓ మీద తప్పుడు కేసులు పెట్టి భయందోళనకు గురిచేస్తే భవిష్యత్తులో పంచాయతీ పాలకవర్గ సమావేశానికి ఎవరూ హాజరు కాలేరు . ఏక పక్షంగా పంచాయతీలో ఉండే నిధులను కూడా స్వాహా చేసి దుర్వినియోగం చేయాలనే దురుద్దేశంతో తప్పుడు కేసులు పెట్టడం జరిగిందిని తెలిపారు . డిఎస్పి, ఆర్డీఓని కలిసి కులం పేరుతో బాహాటంగా సభ్య సమాజం తలదించుకునేలా ప్రవర్తించిన చంద్రా.మల్లికార్జున నాయుడుని వెంటనే అరెస్టు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలలో పంచాయితీ వైవీపీ నాయకులు కొప్పోలు. వెంకటేశ్వర్లు, కొండా. చిన్న వెంకటేశ్వర్లు, అగ్గిరప్ప , పాల్గొ న్నారు..

## 12 వార్డు యందు 19 లక్షల రూపాయలతో సీ.సీ రోడ్డు డ్రైన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి

నంద్యాల :-నంద్యాల పట్టణంలోని 12వ వార్డు బాలాజీ కాంప్లెక్స్ నందు 19 లక్షల రూపాయలతో సిసి రోడ్డు మరియు డ్రైన్ ను గురువారం నాడు నంద్యాల శాసనస భ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మరియు నంద్యాల మున్సిపల్ చైర్ పర్సన్. మాబున్నీసా. 12 వార్డు కౌన్సిలర్ ఖండే శ్యామసుందర్ లాల్. 12 వార్డు వైసీపీ ఇన్చార్జి కైప గోపాల్ రెడ్డి ప్రారంభించారు. ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి మాట్లాడుతూ .నంద్యాల మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ కౌన్సిల్ ద్వారా ఎన్నో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందని గతంలో అభివృద్ధి అంటే ప్రజలకు తెలిసేది కాదని వైఎస్ఆర్ ప్రభుత్వం వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలతో పాటు అభివృద్ధిని ముందుకు తీసుకెళ్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రవి చంద్రా రెడ్డి మున్సిపల్ డీఈ లు జయబారత్ రెడ్డి. శ్రీనివాసులు రెడ్డి. మదు కుమార్. ఎఈ లు మున్సిపల్ సిబ్బంది సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.





# భావితరాల సంపద వేమన పద్యాలు





బద్వేలు యోగి వేమన జయంతి సందర్భంగా గురువారం × శ్రీ రాచపూడి నాగభూషణం డిగ్రీ ఢ పీ.జి కళాశాల ఎన్ ఎస్ ఎస్ విద్యార్థులు "భావితరాల సంపద వేమన పద్యాలు-సూక్తులు" అనే దృక్పథంతో స్థానిక రాధిక ఇంగ్లీష్ మీడియం పాఠశాలను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట కళాశాలలో వేమన చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం పాఠశాలను దర్శించి అక్కడి విద్యార్థులకు వేమన జీవిత విశేషాలు, సూక్తులు, పద్యాలను చిత్రపటాల ద్వారా వివరించారు. వేమన పద్యాల విశిష్టతను పిల్లలకు అర్థమయ్యే రీతిలో చిన్న నాటిక ద్వారా ప్రదర్శించారు. పాఠశాల విద్యార్థులు కొన్ని వేమన పద్యాలను చక్కగా చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల తెలుగు అధ్యాపకులు వి.వి.చలపతి మాట్లాడుతూ వేమన ప్రజాకవి సంఘసంస్కర్త "విశ్వదాభిరామ వినురవేమ" అను మాట తెలియని తెలుగువారు లేరన్నారు. వేమన రెడ్డి రాజుల వంశానికి చెందిన వారని, ఆటవెలది ఛందస్సులో అలవోకగా పద్యాలు వ్రాసిన గొప్ప కవి అన్నారు. సర్ సి.పి బ్రౌన్ కృషి ద్వారా వేమన పద్యాలు పుస్తక రూపం దాల్చాయన్నారు. వేమన పద్యాలను భావితరాలకు తెలియజేయాలనే దృక్పథంతో ఇలా పాఠశాలను దర్శించి విద్యార్థులకు వివరించే చిరు ప్రయత్నం చేశామన్నారు. ఈ అవకాశం కల్పించిన పాఠశాల యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. పాఠశాల కరస్పాండెంట్ రామనబోయిన భాస్కర్ మాట్లాడుతూ.. ఇలాంటి సృజనాత్మకత కార్యక్రమాలు పాఠశాలలకు వచ్చి కళాశాల విద్యార్థులు చేపట్టడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థుల ప్రదర్శనలను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల పరిపాలనాధికారి ఢ మున్సిపల్ వైస్ చైర్మన్ రాచపూడి వెంకట సాయి కృష్ణ, ప్రిన్సిపల్ సత్యనారాయణ, తెలుగు అధ్యాపకులు వి.వి.చలపతి, రాధిక ఇంగ్లీష్ మీడియం పాఠశాల కరస్పాండెంట్ భాస్కర్, పాఠశాల తెలుగు ఉపాధ్యాయులు సుహాసిని, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ అధికారులకూ ముఖ హాజరు

నంద్యాల :-ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర ప్రభుత్వ ముఖ ఆధా రిత హాజరు విధానం (ఎస్ఆర్ఎస్) పట్టణ పురపాలక సంస్థ పరిధిలో మంగళవారం నుంచి ప్రారంభ మైంది. శాశ్వత ఉద్యోగులందరికీ ప్రధాన కార్యా లయం వద్ద ప్రత్యేక యాప్ ద్వారా ఎస్ఆర్ఎస్ పాయింట్ ను ఏర్పాటు చేశారు. క్షేత్రస్థాయిలో విధులు నిర్వహించే అధికారులు, సచివాలయ ఉద్యోగులు సైతం మున్సిపల్ కార్యాలయానికి వచ్చి మాత్రమే ఎస్ఆర్ఎస్ ద్వారా హాజరు వేయాల్సిన పరిస్థితి. క్షేత్రస్థాయిలో విధులకు హాజరై, ఆ తదుపరి ఉదయం 10.15 గంటలకు ప్రధాన కార్యాలయానికి వచ్చి ఎస్ఆర్ఎస్ వేయాలి. మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు క్షేత్ర స్థాయి విధులు నిర్వహించి అనంతరం సాయంత్రం 5.30 గంటల తర్వాత మరోసారి ప్రధాన కార్యాలయానికి రావాలి.




# మైఖేల్ 'క్వీన్' గా అనసూయ మేడం

రంగస్థలం సినిమా తో టాలీవుడ్ లో హీరోయిన్స్ రేంజ్ లో గుర్తింపును దక్కించుకున్న ముద్దుగుమ్మ అనసూయ. జబర్దస్త్ కు గుడ్ బై చెప్పేసి అనసూయ బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతోంది. ప్రస్తుతం ఈ అమ్మడి యొక్క మైఖేల్ సినిమా లోని క్వీన్ లుక్ వైరల్ అవుతోంది.యంగ్ హీరో సందీప్ కిషన్ హీరోగా తమిళ స్టార్ నటుడు విజయ్ సేతుపతి కీలక పాత్రలో నటిస్తున్న మైఖేల్ సినిమాలో అనసూయ కీలక పాత్రలో నటిస్తున్నట్లుగా చిత్ర యూనిట్ సభ్యులు ఈ పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా అధికారికంగా ప్రకటించారు.అనసూయ కు ఒక ప్రత్యేక పోస్టర్ ను విడుదల చేయడం ద్వారా మైఖేల్ యూనిట్ సభ్యులు అనసూయకు ఎంతటి ప్రాముఖ్యత ఇవ్వడం జరిగిందో అర్థం చేసుకోవచ్చు.అంటే సినిమాలో అనసూయ పాత్ర కచ్చితంగా ది బెస్ట్ అన్నట్లుగా ఉంటుంది అంటూ అభిమానులు చాలా నమ్మకంతో ఉన్నారు.ఈ సినిమాలో సందీప్ కిషన్ లుక్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. సందీప్ మరియు విజయ్ సేతుపతి కాంబోలోని సన్నివేశాలు సినిమాలో ప్రధాన ఆకర్షణగా నిలుస్తాయి అంటూ చిత్ర యూనిట్ సభ్యులు నమ్మకం వ్యక్తం చేస్తున్నారు. ఈ సినిమాను ఫిబ్రవరి 3వ తారీకున తెలుగు తో పాటు తమిళం ఇతర సౌత్ భాష ల్లో కూడా విడుదల చేయబోతున్నట్లుగా తెలుస్తోంది.ఈ సినిమా ఇప్పటికే ప్రేక్షకుల్లో పాజిటివ్ బజ్ ను క్రియేట్ చేసింది. అనసూయ పోస్టర్ రిలీజ్ తో మరింతగా మైఖేల్ పై జనాల్లో ఆసక్తి పెరిగింది అంటూ సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

# 2023 సంక్రాంతి సినిమాలు.. మొత్తం 600 కోట్లు!

సౌత్ సినిమా ఇండస్ట్రీలో సంక్రాంతి పండగ అనేది ఒక ప్రత్యేకమైన బాక్స్ ఆఫీస్ ఫెస్టివల్ అని చెప్పవచ్చు. ఈ పండుగ సీజన్లో స్టార్ హీరోలు సినిమాలు భారీ స్థాయిలో పోటీ పడుతూ ఉంటాయి. కాస్త పాజిటివ్ వచ్చిన కూడా అన్ని సినిమాలు పోటాపోటీగా కలెక్షన్స్ అందుకుంటు ఉంటాయి. ఇక ఈసారి తెలుగు తమిళంలో కూడా ఇద్దరు అగ్ర హీరోలు పోటీ పడడం విశేషం.ముఖ్యంగా తెలుగులో అయితే గతంలో ఎప్పుడు లేనివిధంగా ఒకే ప్రొడక్షన్ హౌస్ నుంచి రెండు సినిమాలు రావడం విశేషం అని చెప్పాలి. మైత్రి మూవీ మేకర్స్ ప్రొడక్షన్లో మెగాస్టార్ చిరంజీవి నటించిన వాల్తేరు వీరయ్య సినిమాతో పాటు నందమూరి బాలకృష్ణ నటించిన వీర సింహారెడ్డి సినిమాలు ఒకరోజు గ్యాప్ లో సంక్రాంతికి ప్రేక్షకుల ముందుకు వచ్చాయి.ఇక వీర సింహారెడ్డి సినిమా ఆరు రోజుల్లో 109 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ సొంతం చేసుకుంది. ఇక వాల్తేరు వీరయ్య సినిమా 144 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ రాబట్టింది. తమిళంలో కూడా అజిత్ విజయ్ సినిమాలు భారీగానే పోటీ పడ్డాయి. ముఖ్యంగా వారిసు సినిమా ఏడు రోజుల్లో తెలుగు తమిళంలో కలిపి 213 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్స్ అందుకుంది.ఇక మరోవైపు అజిత్ తునివు/తెగింపు సినిమా కూడా తెలుగు తమిళంలో ఏడు రోజుల్లో 149.66 కోట్లకు పైగా గ్రాస్ అందుకుంది. ఈ రెండు సినిమాల మధ్యలో పోటీ అయితే గట్టిగానే జరిగింది. ఇక మొత్తంగా మొదటి వారంలో ఈ నాలుగు సినిమాల గ్రాస్ కలెక్షన్స్ అయితే 616.71 కోట్ల వరకు నమోదైనట్లు సమాచారం.ఇక ఈ సంక్రాంతి ఫెస్టివల్ లో నాలుగు సినిమాలకు కలిపి 335 కోట్ల షేర్ అయితే వచ్చింది. గతంలో ఎప్పుడు లేని విధంగా ఈ సంక్రాంతికి సౌత్ ఇండస్ట్రీలో భారీ స్థాయిలో బిజినెస్ జరిగింది. మరి రాబోయే సమ్మర్ హాలిడేస్ ను మిగతా సినిమాలు ఏ విధంగా ఉపయోగించుకుంటాయో చూడాలి.





# ఫైనల్ గా విజయ్ ను డామినేట్ చేసిన అజిత్

తమిళ సినీ ఇండస్ట్రీలో అగ్ర హీరోలుగా అజిత్ కుమార్ విజయ్ కొనసాగుతున్నారు. రజినీకాంత్ కమల్ హాసన్ తర్వాత ఈ రేంజ్ స్టార్ ఇమేజ్తో కోలీవుడ్ ఇండస్ట్రీలో సత్తా చాటుతున్నదే వీళ్లే అని చెప్పవచ్చు. వీళ్లిద్దరు పలుమార్లు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. అయితే ఈ సంక్రాంతికి అజిత్ తునివుతో విజయ్ వారసుడుతో బరిలోకి దిగారు.అజిత్ హీరోగా నటించిన 'తెగింపు' తమిళ్ లో తునివు సినిమాతో పాటు విజయ్ హీరోగా నటించిన 'వారసుడు తమిళనాడులో వారిసుగా ఒకేరోజు విడుదలయ్యాయి. కానీ తెలుగులో విజయ్ సినిమా 'వారసుడు' మూడు రోజులు ఆలస్యంగా విడుదలైంది. వీళ్లిద్దరు ఒకేసారి బాక్సాఫీస్ బరిలోకి దిగడంతో.. తమిళనాట భారీ అంచనాలు నెలకొన్నాయి. అజిత్ విజయ్ ఇప్పటికే 9 సార్లు బాక్సాఫీస్ దగ్గర పోటీ పడ్డారు. ఇపుడు తునివు వర్సెస్ వారిసు సినిమాలతో మరోసారి ఒకే రోజు బాక్సాఫీస్ వార్కు దిగారు. దాదాపు 8 యేళ్ల లాంగ్ గ్యాప్ తర్వాత వీళ్లిద్దరు తమిళ బాక్సాఫీస్ దగ్గర ఒకే రోజు పోటీ పడ్డారు.అజిత్ తునివుతో పోటీ పడుతుంటే.. విజయ్.. వారిసు సినిమాతో పలకరించగా... ఈ రెండు సినిమాలు తెలుగులో 'తెగింపు' 'వారసుడు' పేరుతో రిలీజ్ అయ్యాయి.అయితే ఈ పోటీలో మాత్రం అజిత్ పైచేయి సాధించారని తెలుస్తోంది. సంక్రాంతికి రిలీజ్ అయిన వారసుడు ఏడురోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 150 కోట్ల కలెక్షన్లు సాధించింది. ఇక అదే రోజు రిలీజ్ అయిన అజిత్ తునివు ఏడు రోజుల్లో ప్రపంచవ్యాప్తంగా 200 కోట్ల కలెక్షన్లుసాధించింది. దీన్ని బట్టి చూస్తే.. విజయ్ పై అజిత్ పై చేయి సాధించాడు.ఇక 'వారిసు'సినిమాను తెలుగు నిర్మాత దిల్ రాజు నిర్మించారు. వంశీ పైడిపల్లి దర్శకత్వం వహించారు. ఇందులో విజయ్ సరసన రష్మిక మందన్న హీరోయిన్గా నటించింది. ఈ సినిమా కుటుంబ కథా చిత్రంగా తెరకెక్కింది. మరోవైపు అజిత్ హీరోగా నటించిన 'తునివు' యాక్షన్ డ్రామాగా తెరకెక్కింది.



# బోల్ట్‌కు చేదు అనుభవం.. అకౌంట్ నుంచి 97 కోట్లు మాయం

జమైకా దిగ్గజ అథ్లెట్.. ఒలింపియన్ ఉసెన్ బోల్ట్‌కు చేదు అనుభవం ఎదురైంది. బోల్డ్ అకౌంట్ నుంచి దాదాపు 12 మిలియన్ డాలర్లు(భారత కరెన్సీలో దాదాపు రూ.97 కోట్ల 60 లక్షలు) మాయమైనట్లు సమాచారం. అకౌంట్ నుంచి మాయమైన డబ్బంతా బోల్ట్ లైఫ్‌టైమ్ సేవింగ్ డబ్బులని అతని లాయర్ లింటన్ పి. గార్డన్ తెలిపారు.కింగ్‌స్టన్ అనుబంధ కంపెనీలో స్టాక్స్ అండ్ సెక్యూరిటీస్‌లో బోల్ట్ పెట్టుబడులు పెట్టినట్లు తెలిసింది. తాజాగా షేర్స్‌లో నష్టాలు రావడంతో బోల్ట్ అనుమతి లేకుండానే అతని అకౌంట్ నుంచి డబ్బు మాయం చేశారని లాయర్ తెలిపారు. ప్రస్తుతం బోల్డ్ అకౌంట్‌లో కేవలం 12వేల డాలర్లు మాత్రమే మిగిలాయన్నారు. ఈ వ్యవహారంపై తాము కోర్టులో కేసు వేయనున్నట్లు బోల్ట్ తరపు లాయర్ గార్డన్ వెల్లడించారు."ఇది వినడానికి షాకింగ్‌గా ఉంది. బోల్ట్ ఇన్వెస్ట్ చేసిన షేర్స్ నష్టాలు రావడంతో అనుమతి లేకుండా అతని అకౌంట్‌లో డబ్బులు మాయం చేయడం ఏంటని.. ఆ డబ్బులు బోల్ట్ లైఫ్‌టైమ్ సేవింగ్స్ అని.. ప్రైవేటు పెన్షన్ రూపంలో వాటిని పొందాలని బోల్ట్ ఇది వరకే బ్యాంకుతో ఒప్పందం చేసుకున్నాడు. అయితే ముందస్తు సమాచారం లేకుండా అకౌంట్ నుంచి డబ్బుల మాయం చేసిన కింగ్‌స్టన్ అనుబంధ సంస్థపై కోర్టులో కేసు వేసే అంశాన్ని పరిశీలిస్తున్నాం" అంటూ లాయర్ గార్డన్ తెలిపారు. 2017లో అథ్లెటిక్స్‌కు గుడ్‌బై చెప్పిన బోల్ట్.. దాదాపు పదేళ్ల పాటు ట్రాక్ అండ్ ఫీల్డ్ అథ్లెట్ ఈవెంట్స్‌ను శాసించాడు.

EDITED, PRINTED,PUBLISHED AND OWNED BY AVULA VIJAYA BHASKARA REDDY PRINTED AT SRI SANTOSH PRINTERS SHOP NO. 67-58/A2,OPP TAMIL NADU MERCANTILE BANK, OLD BUSTAND, KURNOOL- 518 001. ANDHRA PRADESH.
PUBLISHED FROM AVULA HUSSAIN REDDY COLONY,7-5-230, NANDYAL ROAD ALLAGADDA-518 543. KURNOOL DISTRICT. ANDHRA PRADESH. EDITOR : AVULA VIJAYA BHASKARA REDDY. RNI No : APTEL/2019/77190